# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 8

ఆదివారం, జూన్ 11, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అంతా సిద్ధం

హైదరాబాద్, జూన్ 10, (వాయిస్ టుడే): గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు టీఎస్‌పీఎస్సీ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. పరీక్ష ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నారు. అయితే పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాల వద్ద గేట్లను మూసివేస్తామని టీఎస్‌పీఎస్సీ అధికారులు స్పష్టం చేశారు. కాగా 33 జిల్లా కేంద్రాల్లోని 994 సెంటర్లలో ఆదివారం ఈ పరీక్ష జరగనుంది. గతంలో ఈ ప్రశ్నాపత్రాలు లీక్ అవడంతో ఈసారి పటిష్ట ప్రణాళికతో పరీక్ష నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ భావిస్తున్నది. దీని కోసం ఇప్పటికే పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించింది. కలెక్టర్లు, ఎస్పీలు, కమిషనర్లతో సమావేశాలు జరిగింది. ఈసారి ఈ పరీక్షలకు అథారిటీ ఆఫీసర్లుగా కలెక్టర్లను, చీఫ్ కో-ఆర్డినేటర్లుగా సబ్ కలెక్టర్లను నియమించింది.



## సుపరిపాలన అందిస్తున్నాము కేటీఆర్

హైదరాబాద్ , జూన్ 10, (వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్రం 9 వసంతాలు పూర్తి చేసుకుంది. దశాబ్ది ఉత్సవాల్లో ఇవాళ సుపరిపాలన దినోత్సవం అని రాష్ట్ర ఐటీ, మున్సిపాలిటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. తెచ్చుకున్న రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నాం. గతంలో 10 జిల్లాలు ఉండేవి. స్వరాష్ట్రంలో 33 జిల్లాలు చేసుకున్నాం. కొత్త మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసుకున్నాం. అధికార వికేంద్రీకరణతో పరిపాలన ప్రజలకు చేరువైంది. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేయాలి. అప్పుడే ఏ ప్రభుత్వమైనా ప్రజల మన్ననలు పొందుతోంది అని మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జీహెచ్ఎంసీ వార్డు ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర జనాభా సుమారు 4 కోట్లు. కోటి 25 లక్షల మంది హైదరాబాద్‌లో ఉన్నారని

- మిగతా 2వ పేజీలో



## 14 రోజుల రిమాండ్‌కు అప్సర హత్య కేసు నిందితుడు సాయికృష్ణ

హైదరాబాద్, జూన్ 10(వాయిస్‌టుడే): గుడికి వచ్చిన అమ్మాయిని వలలో వేసుకొని హత్య చేసిన పూజారి సాయికృష్ణకు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. అప్సర హత్య కేసులో శుక్రవారం సాయికృష్ణను పోలీసులు అరెస్టు చేశారు. ఆయన్ని పూర్తిగా విచారించిన తర్వాత అప్సర డెడ్‌బాడీ ఉన్న ప్రాంతాన్ని వెలికి తీశారు. అక్కడ ఉన్న మృతదేహాన్ని పోస్టు మార్టానికి పంపించారు. శుక్రవారం అరెస్టైన సాయికృష్ణను శనివారం ఉదయం న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. కేసు వివరాలు తెలుసుకున్న జడ్జి... నిందితుడు సాయికృష్ణకు 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం ఆతన్ని చర్లపల్లి జైలుకు అధికారులు తరలించారు. సరూర్‌నగర్‌లో ఉంటున్న సాయికృష్ణ... అదే ప్రాంతంలో అద్దెకు ఉంటున్న అప్సర అనే అమ్మాయితో వివేహేతర సంబంధం పెట్టుకున్నాడు. బంగారు మైసమ్మ ఆలయంలో పూజారిగా ఉంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న సాయికృష్ణతో అప్సరకు గుడిలో పరిచయం ఏర్పడింది. తరచూ అప్సర ఇంటికి వెళ్లి వాళ్ల అమ్మను అక్క అంటూ పిలుస్తూ చనువుగా ఉండేవాడు. ఇది వరకు పెళ్లై ఓ పాపకు తండ్రి అయిన సాయికృష్ణతో అప్సర చాలా ప్రదేశాలకు వెళ్లేది. గోశాలలు, గుడులకు వెళ్లేవాళ్లు. ఈ తిరుగుళ్లు కారణంగా అప్సర ఓసారి గర్భవతి కూడా అయినట్టు తెలిసిన వారు చెబుతున్నారు. ఈ క్రమంలోనే పెళ్లి చేసుకోవాలని సాయికృష్ణపై అప్సర ఒత్తిడి తీసుకొచ్చిందని సమాచారం. అప్సర నుంచి ఒత్తిడి పెరగడంతో చంపాలని నిర్ణయించుకున్నాడు సాయికృష్ణ. అనుకున్నట్టుగానే శంషాబాద్ ఏరియాకు తీసుకెళ్లి దారుణంగా హతమార్చాడు. కారులో ఆమె రిలాక్స్‌డ్

- మిగతా 2వ పేజీలో




# 'బండి' ముందుకు కదిలిస్తారా?

**తెలంగాణ రాష్ట్ర బీజేపీలో వేగంగా అంతర్గత మార్పులు జరుగుతున్న విషయం తెలిసిందే. రాష్ట్ర స్థాయి నాయకత్వంలో ఈటెల రాజేందర్‌కు కీలకమైన ప్రచార కమిటీ చైర్మన్ పదవి కట్టబెట్టం, అదే విధంగా పార్టీ అధ్యక్ష స్థానంలో సైతం బండి సంజయ్‌కు బదులు డీకే అరుణ లేకపోతే కిషన్ రెడ్డిలను నియమించాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ పరిణామాలతో పార్టీని ఇప్పటి వరకు ముందుండి నడిపించిన బండి సంజయ్ ఎలా అడుగులు వేయబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఈటెల సారథ్యం నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారా? ఈటెలకు తోడుగా ఉంటారా? అనే సందేహాలు మొదలయ్యాయి.**

హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర శాఖలో తాజా మార్పులతో బండి సంజయ్ ఇబ్బంది పడడం, అసంతృప్తికి గురవడం ఖాయమనే విషయాన్ని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో.. తనదైన శైలితో పార్టీ గ్రాఫ్‌ను అమాంతం పెంచేసి.. బీఆర్ఎస్‌కు కొన్ని సందర్భాల్లో కంట్లో నలుసుగా బండి సంజయ్ దూకుడుగా ప్రవర్తించిన విషయం తెలిసిందే. దీంతో.. ప్రతిపక్ష పార్టీ నేతలంటే ఏమాత్రం పట్టించుకోని.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సైతం కొన్ని సందర్భాల్లో బండి సంజయ్ పేరు ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు. ప్రధాని మోదీ సైతం 'బండి' అంటూ ఆప్యాయంగా పలకరించే గుర్తింపును బండి సంజయ్ దక్కించుకున్నారు. ఈ స్థాయిలో పార్టీని ముందుకు నడిపించిన బండి సంజయ్ తాజా మార్పులతో అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటారా అనే విషయంలో సందిగ్ధత నెలకొంది.

### అదే పెద్ద మైనస్

బండి సంజయ్ విషయంలో పెద్ద మైనస్‌గా మారిన అంశం.. కేవలం హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగడమే అనే విమర్శ వినిపిస్తోంది. ఆర్ఎస్ఎస్ మూలాలున్న ఈ నేత.. ఏ కార్యక్రమం నిర్వహించిన మత రాజకీయానికే పెద్దపీట వేస్తూ తన ప్రసంగాలు సాగిస్తున్నారు. దీంతో రాష్ట్రంలో బీజేపీ వస్తే హిందూయేతర వర్గాలకు పరిస్థితులు ప్రతికూలంగా మారతాయనే వాదనలను ఇతర పార్టీలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సక్సెస్ అవుతున్నారు. అయితే దక్షిణాదిలో ఈ మంత్రం పనిచేయదని గుర్తించిన అధిష్టానం.. అన్ని వర్గాలను కలుపుకుకేందుకు వ్యూహాలు రూపొందిస్తోంది. దీనిలో భాగంగానే కేసీఆర్ వ్యూహ ప్రతి వ్యూహాలపై ఆసాంతం అవగాహన ఉన్న ఈటెలను కీలకమైన ప్రచార కమిటీ చైర్మన్‌గా నియమించేందుక నిర్ణయించినట్లు సమాచారం. అంతేకాకుండా.. బీసీ వర్గానికి చెందిన నేత కావడం, ఇతర నాయకులను మెప్పించే తీరులో వ్యవహారశైలి వంటివి కూడా ఈటెలకు ప్లస్ పాయింట్స్‌గా మారాయి.

### 'బండి' సహకారం.. సందేహమే

ఈటెలకు ప్రచార కమిటీ చైర్మన్ పదవి కట్టబెట్టిన నేపథ్యంలో.. ఆయనకు బండి సంజయ్ సహకరిస్తారని భావించడం ప్రశ్నార్థకమనే అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికే ఈ ఇద్దరు నేతల మధ్య.. పూడ్చలేని దూరం ఏర్పడింది. ఇద్దరు నేతలు కూడా ఒకరికి తెలియకుండా.. ఒకరు అధిష్టాన వర్గాలతో సంప్రదిస్తుండడం, పార్టీ నేతల్లో సైతం.. ఈటెల, బండి అనే రెండు వర్గాలు ఏర్పడినాయనేది బహిరంగ రహస్యమే. బీఆర్ఎస్ నుంచి వలస వచ్చిన ఈటెల పార్టీలో సముచిత స్థానం కావాలని ఆశించడంపై మొదటి నుంచి బండి సంజయ్ వర్గం అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. పార్టీలో మొదటి నుంచి ఉన్న వాళ్లని కాదని.. వలస నేతలకు పట్టం కట్టడం ఎలా సాధ్యమని బండి సంజయ్ గ్రూప్ వర్గాలు ఎప్పటి నుంచో అంటున్నారు.

**మొత్తంగా చూస్తే.. బీజేపీ రాష్ట్ర శాఖలో తాజా పరిణామాలతో అగ్ర నాయకులు ఎలా స్పందిస్తారు? ఎలా కదులుతారనే విషయం అమిత్‌షా పర్యటనలోపు తేటతెల్లమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పార్టీ ప్రయోజనాలను ఆశించి రాజీ ధోరణితో వ్యవహరిస్తేనే.. ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉంటుందని లేదంటే.. బీజేపీ స్థానంలో కాంగ్రెస్ బలమైన ప్రతిపక్షంగా మరింత పైకి ఎదుగుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.**

అయితే.. బీఆర్ఎస్‌ను వీడితే వచ్చే కష్ట, నష్టాల గురించి తెలిసి కూడా ధైర్యంగా బీజేపీలోకి చేరిన ఈటెలకు అధిష్టానం వద్ద సానుకూల అభిప్రాయమే ఉంది. అయితే దీనికి వ్యతిరేకంగా.. చేరికల కమిటీ చైర్మన్‌గా.. ఆయన విఫలమయ్యారనే వార్తలను బీజేపీలోని కొన్ని వర్గాలు స్వయంగా వ్యాప్తి చేస్తున్నాయి. అంతేకాకుండా.. బీజేపీలో పరిస్థితులు అనుకూలంగా లేవనే కారణంతో ఈటెల కాంగ్రెస్ వైపు చూస్తున్నారనే పార్టీలోని కొందరు నేతల ఆరోపణ. ఇలా అవకాశ వాదం కోసం పార్టీలు మారాలనే నాయకులకు పెద్దపీట వేయడం 'బండి' వర్గం నేతలకు రుచించట్లేదనే సమాచారం. ఈ నేపథ్యంలో ప్రచార కమిటీ చైర్మన్‌గా ఈటెల చేపట్టే కార్యక్రమాలకు బండి సంజయ్ సహకారం సందేహాస్పదంగానే ఉంటుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### అధ్యక్ష స్థానంలో సైతం మార్పు

బీజేపీ పార్టీ రాష్ట్రం విషయంలో ఆలోచన చేస్తున్న మరో అంశం.. అధ్యక్ష పదవిలో సైతం కొత్తవారిని కూర్చోబెట్టాలనే నిర్ణయం. ఈ క్రమంలో డీకే ఆరుణ లేదా కిషన్ రెడ్డి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో.. ఇప్పటి వరకు పార్టీ అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ ఆ మార్పును జీర్ణించుకోలేరని.. పార్టీలోనే ఉన్నా.. మునుపటి మాదిరిగా క్రియాశీలకంగా వ్యవహరించడం కష్టమే అనే అభిప్రాయాలు సైతం వినిపిస్తున్నాయి.

- మిగతా 2వ పేజీలో

## శ్రీ వారిని దర్శించుకున్న నడ్డా

తిరుమల, జూన్ 10 (వాయిస్ టుడే ): ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పర్యటించనున్న విషయం తెలిసిందే. ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లిన ఆయన వెంకటేశ్వర స్వామని దర్శించుకున్నారు. ఆయనతో ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహ రావు, ఉమ్మడి మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి, మరికొందరు బీజేపీ నాయకులు కూడా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ విషయాన్ని జీవీఎల్ నరసింహారావుతో ట్విట్టర్ వేదికగా తెలిపారు. అనంతరం జేపీ నడ్డా తిరుచానూరులో కార్యకర్తలతో భేటీ కానున్నారు. తిరిగి సాయంత్రం 5.00 గంటలకు శ్రీకాళహస్తిలోని భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ సభలో ప్రధాని మోదీ 9 ఏళ్ల పాలనపై నడ్డా ప్రజలకు వివరించనున్నారు. బహిరంగ సభ అనంతరం తిరిగి ఢిల్లీకి నడ్డా వెళ్లనున్నారు. ఇదిలా ఉండగా రేపు విశాఖపట్నంలో కేంద్రమంత్రి అమిత్‌షా పర్యటించనున్నారు.



## రైతులకు అండగా కేంద్రం

హైదరాబాద్, జూన్ 10, (వాయిస్ టుడే ): : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి, రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. పంటలు పండించేందుకు పెద్ద ఎత్తున ఎరువుల సబ్సిడీ ఇస్తూ, పండిన పంటలను సరైన మద్దతు ధరలకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. తాజాగా పెంచిన పంటల మద్దతు ధర ఈ ఖరీఫ్ సీజన్నుంచే అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. శనివారం బీజేపీ రాష్ట్ర ఆఫీసులో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి పలు కీలక విషయాలను వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే ఎంఎస్పీపై గొప్ప నిర్ణయం తీసుకుందన్నారు. 2014లో దేశ వ్యవసాయ బడ్జెట్21,933 కోట్లు ఉంటే, తొమ్మిదేండ్లలో లక్షా 25 వేల 33 కోట్లకు పెరిగిందని.. అంటే దాదాపు 5.7 రెట్లు పెరిగినట్లు వివరించారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రూ.28,590 కోట్ల వ్యవసాయ ఋణాల మంజూరు, 23 కోట్ల సాయిల్హెల్త్ కార్డులను అందజేశామన్నారు. బియ్యం ఎగుమతుల్లో

- మిగతా 2వ పేజీలో



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం 11 జూన్ 2023

## సుపరిపాలన అందిస్తున్నాము కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం పని చేయాలని సీఎం కేసీఆర్ సూచించారు. ప్రజల సమస్యలు స్థానికంగానే అధికారులు పరిష్కరించాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వద్దకు రావడమంటే ఆ వ్యస్థలో లోపమున్నట్లు లెక్క కేటీఆర్ తెలిపారు.కరోనా టైంలోనూ హైదరాబాద్‌లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగాయని కేటీఆర్ గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ సిబ్బంది చేసిన పని చరిత్రలో నిలిచిపోతది. మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లో పని చేయడం థ్యాంక్‌లెస్ జాబ్. స్వచ్ఛ హైదరాబాద్‌కు ప్రజల సహకారం అవసరం. పురపాలన అనే మాటలోనే ప్రజల భాగస్వామ్యం ఇమిడి ఉంది. ప్రపంచంలో అద్భుతమైన టోక్యో నగరంలా హైదరాబాద్ మారాలి. తెలంగాణ వచ్చినప్పటికీ, ఇప్పటికీ హైదరాబాద్ ఎంతో మారిందని కేటీఆర్ వివరించారు.హైదరాబాద్‌లో ప్రతి రోజు 8 వేల మెట్రిక్ టన్నుల చెత్తను లిఫ్ట్ చేస్తున్నాం అని మంత్రి తెలిపారు. పొడి చెత్త ద్వారా కరెంట్‌ను ఉత్పత్తి చేస్తున్నాం. తడి చెత్త ద్వారా రూ. 200 కోట్లు సంపాదిస్తున్నాం. హైదరాబాద్‌లో మురుగునీటిని శుద్ధి చేస్తున్నాం. నగరంలో అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో బ్రహ్మాండమైన రైతు వేదికలు నిర్మించామని కేటీఆర్ చెప్పారు. పల్లె, పట్టణ ప్రగతితో గ్రామాలు, నగరాల రూపురేఖలు మారిపోయాయి. దేశంలో 3 శాతం కంటే తక్కువ జనాభా ఉన్న తెలంగాణ జాతీయ అవార్డుల్లో 30 శాతం సాధించింది. సీఎం కేసీఆర్ ఇచ్చిన ధైర్యంతో మిషన్ భగీరథను అధికారులు విజయవంతంగా పూర్తి చేశారని కేటీఆర్ స్పష్టం చేశారు.

## 14 రోజుల రిమాండ్‌కు అప్సర హత్య కేసు నిందితుడు సాయికృష్ణ

(మొదటి పేజీ తరువాయి)

మూడ్‌లో ఉండగానే కారు కవర్ ఆమె మొహం వేసి ఊపిరి ఆడకుండా చేశాడు. తర్వాత తనతో తీసుకొచ్చిన రాయితో గట్టిగా తలపై మోదాడు. అంతే స్పాట్‌లోనే ఆమె చనిపోయింది. చనిపోయిన అప్సర డెడ్‌బాడీని కారులోనే ఉంచేసి ఇంటికి వచ్చికారు పార్క్ చేశాడు. రెండు రోజుల పాటు డెడ్‌బాడీ ఆ కారులోనే ఉంది. రెండు రోజుల తర్వాత వాసన రావడంతో రాత్రి వేళ కారు తీసుకుని సరూర్‌నగర్ తహశీల్దార్ కార్యాలయం వెనుక నిర్మానుష్య ప్రాంతానికి వెళ్లాడు. అక్కడ వినియోగంలేని సెప్టిక్ ట్యాంక్‌లో మృతదేహాన్ని గన్నీ బ్యాగ్‌లో కుక్కి పడేశాడు. దీని తర్వాత రెండు బస్తాల ఉప్పు వేశాడు. ఆమె బ్యాగ్, లగేజీ బ్యాగ్ కాల్చేశాడు. కారును శుభ్రం చేసి సైలెంట్ అయిపోయాడు. తర్వాత రోజు 2 టిప్పర్ల మట్టి తెప్పించాడు. సెప్టిక్ ట్యాంకులో పోయించాడు. రెండు మ్యాన్‌హోల్స్ నుంచి దుర్వాసన రాకుండా జాగ్రత్తపడ్డాడు. మ్యాన్‌హోల్ మూతలు తీసుకొచ్చి మ్యాన్‌హోల్స్‌పై ఉంచి కాంక్రీట్ పోశాడు. ఆ సమీపంలో ఓ బోరు కూడా వేయించాడు. అది చూసిన వారంతా సాయి చేస్తున్నది సామాజిక సేవ అనుకున్నారే తప్ప అనుమానం రాలేదు. ఇప్పుడు అసలు విషయం తెలిసిన తర్వాత షాక్ అయ్యారు. అప్సర ఇంటికి వెళ్లి తన స్నేహితులతో కలిసి భద్రాచలం వెళ్లిందని నమ్మించాడు. తర్వాత ఆమె అదృశ్యమైనట్లు ఆర్‌జీఐఏ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సాంకేతిక ఆధారాలతో ముందుకు వెళ్లిన పోలీసులు ఆమె హత్యకు గురైనట్లు తేల్చారు. ఫిర్యాదులో అప్సరను మేనకోడలిగా చెప్పాడు సాయి. కారులో శంషాబాద్ వరకు తీసుకొ అంబేద్కర్ విగ్రహం వద్ద ఫ్రెండ్స్ కారులో ఎక్కించానని చెప్పాడు. అక్కడే పోలీసులకు చిక్కాడు. కేసు దర్యాప్తులో భాగంగా ఆమె తిరిగిన ఏరియా సిసీటీవి ఫుటేజ్‌లు పరిశీలించిన పోలీసులకు సాయిపై అనుమానం వచ్చింది. ఇద్దరి సెల్‌ఫోన్‌లు ఒకే చోట ఉన్నట్టు గుర్తించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద సీసీ ఫుటేజీ చూస్తే అప్సర షాబాద్ రోడ్డు మీదుగా నర్కూడ వైపు వెళ్లినట్లు కనిపించింది. దీంతో ఆయన్ని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తే అసలు విషయం తెలిసింది.

### మా ఆయన చాలా మంచోడు

అప్సర హత్య కేసులో తన భర్తను కావాలనే ఇరికిచ్చారని సాయికృష్ణ భార్య శ్రావ్య ఆరోపించారు ఆమె మాట్లాడుతూ..'అప్సర హత్య యాక్సిడెంటల్‌గా జరిగి ఉండొచ్చు. ఆ అమ్మాయి టార్చర్ వల్లే ఈ ఘటన జరిగింది. నా భర్త హత్య చేసేంత దుర్మార్గుడు కాదు. అప్సరతో మాట్లాడతాడు కాని రిలేషన్ లేదు. అప్సర గర్భం సాయికృష్ణ వల్ల రాకపోయి ఉండొచ్చు. మా ఇంట్లో పూజకు కూడా అప్సర వచ్చింది. అప్పుడప్పుడు లేట్‌నైట్ వస్తుంటారు, అది పనిలోనే వెళ్తారు' అని చెప్పుకొచ్చింది.'అప్సరను ఓసారి ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు నాతో చెప్పాడు. ఆయన మంచితనం వల్లే ఈ పరిస్థితి వచ్చింది. ఆయన ఎవరినైనా రిలేషన్‌తోనే పిలుస్తారు. గుడిలో ఫ్రెండ్స్ సమూహం ఉండేది. వారిలో అప్సర కూడా ఉండొచ్చు'అని తెలిపింది. ఇక అప్సర అర్థరాత్రుళ్లు వస్తుంటే కుటుంబ సభ్యులు ఏం చేస్తున్నారని శ్రావ్య ఆరోపించారు. అప్సరతో కలిసి తిరుగుతుంటే వారి అమ్మ ఏం చేస్తోందని ప్రశ్నించింది. ఓ కూతురున్న వ్యక్తితో అప్సర ఎలా తిరిగింది అంటూ సాయికృష్ణ ఎదురు ప్రశ్నలు సంధించింది.

## రైతులకు అండగా కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

109 శాతం పెరుగుదల జరగగా.. వంట నూనెల దిగుమతి బాగా తగ్గిందన్నారు. ఒకప్పుడు లక్ష కోట్ల విలువైన నూనెల దిగుమతి ఉండేది. ఇప్పుడు రైతుల నుంచి నూనె గింజల సేకరణలో 1500 శాతం పెరుగుదల ఏర్పడినట్లు వివరించారు. పాల ఉత్పత్తి, గుడ్లు, మాంసం ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. గుడ్ల ఉత్పత్తిలో మూడో స్థానం, మాంసం ఉత్పత్తిలో 8వ స్థానం, పప్పుదినుసుల సేకరణలో కూడా 7300 శాతం వృద్ధి సాధించినట్లు తెలిపారు.ఎరువుల విషయంలో గత ఏడాదికి ఈ ఏడాదికి ఎరువుల రాయితీ 500 శాతం పెరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి 20 లక్షల కోట్లు రుణ వితరణ లక్ష్యంగా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. వ్యవసాయానికి అన్ని ప్రోత్సాహకాలు, రాయితీలు ఇస్తూనే.. పంటలు నష్టపోతే బీమా ఉండేలా కేంద్రం చర్యలు తీసుకుందన్నారు. ఒకప్పుడు పంటనష్టం 50 శాతం జరిగితేనే పరిహారం వచ్చేది.. ఇప్పుడు 33 శాతం నష్టం జరిగినా పరిహారం వచ్చేలా కేంద్రం చర్యలు తీసుకుందన్నారు. ఈ-నామ్ మార్కెట్లు 1260 బాగా నడుస్తున్నాయి. మత్స్య పరిశ్రమకోసం ప్రత్యేకంగా మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి కేంద్రం పెద్ద ఎత్తున చేపల ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నది. దేశ అవసరాలకు మించి ఉత్పత్తి చేసి, మిగతాది ఎగుమతి చేస్తున్నామన్నారు. తాజాగా పెంచిన ఎంఎస్పీ రేట్లు.. ఈ ఖరీఫ్ నుంచే అమల్లోకి వస్తాయన్నారు. పెంచిన ఎంఎస్పీ.. 2014 నుంచి చూస్తే.. ఒక్కో వ్యవసాయ ఉత్పత్తి మీద 60 నుంచి 80 శాతం పెరుగుదల ఉన్నదని తెలిపారు. ఎరువుల సబ్సిడీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీ ఇస్తున్నదని తెలిపారు.తెలంగాణలో 39 లక్షల మంది రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా ఏటా 6 వేలు ఇస్తున్నామన్నారు. 6300 కోట్లతో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభించామని.. దేశవ్యాప్తంగా అమలవుతున్న పంటబీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయని కారణంగా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. సించాయ్యోజన కింద చిన్న చిన్న సాగునీటి ప్రాజెక్టులనుపూర్తి చేయడం కోసం కేంద్రం కృషి చేస్తుందని.. దీని కింద తెలంగాణలో 11 ప్రాజెక్టులను గుర్తించి, వాటిని పూర్తి చేయడం కోసం ఇప్పటి వరకు 1248 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. తెలంగాణలో దాదాపు 23,948 కోట్ల రూపాయాలతో ఎల్సీడీసీ ద్వారా గొర్రెల పెంపకం, ఇతర వ్యవసాయ కార్యక్రమాలకు రుణాలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆయిల్ పామ్ మిషన్కింద తెలంగాణకు రూ.214 కోట్లు మంజూరు చేశామన్నారు. పెద్ద ఎత్తున పాడిపరిశ్రమను, మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తున్నామని.. ఒక్క ఎరువుల మీద 27 వేల కోట్ల రూపాయల సబ్సిడీ తెలంగాణ రైతులకు కేంద్రం అందజేసిందన్నారు.మోడీ ప్రభుత్వం రాక ముందు విపరీతమైన ఎరువుల కొరత ఉండేదని.. వాటికోసం రైతులు గుండెపోటుతో మరణించిన సంఘటనలున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. 'భారత్ బ్రాండ్' పేరుతో యూరియా ప్రవేశపెట్టబోతున్నామని.. నానో యూరియా కోసం 8 ప్లాంట్లలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణలో %ఖీజ×% ద్వారా ధాన్యం సేకరణకు కేంద్రం ఒకప్పుడు రూ.3,307 కోట్లు ఖర్చు చేస్తే ఇప్పుడు రూ.26,307 కోట్లు వెచ్చిస్తోందన్నారు.

# ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం?

**కర్ణాటక ప్రభావంతో ఇక్కడా అమలుకు యోచన**

**సాధ్యాసాధ్యాలపై సర్వేకు ముఖ్యమంత్రి ఆదేశం**

**మహిళా ప్రయాణికులపై అధ్యయనం షురూ!**



హైదరాబాద్, జూన్ 10: తెలంగాణలో ఎలాగైనా మూడోసారి అధికారంలోకి రావాలన్న గట్టి పట్టుదలతో ఉన్న బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్.. మరిన్ని జనాకర్షక పథకాలను అమలు చేయాలని భావిస్తున్నారు. బీఆర్ఎస్‌పై ప్రజల్లో ఉన్న అసతృప్తిని దూరం చేయడానికి వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ఆ పార్టీ ప్రకటించిన హామీలు ప్రధాన కారణం కావడం.. ముఖ్యంగా అక్కడి మహిళలకు ఆర్టీసీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం హామీ బాగా పనిచేసినట్లు ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణలోనూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని అమలు చేయాలని సీఎం కేసీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. కర్ణాటక ప్రభుత్వం 'శక్తి' పేరుతో ఈ పథకం అమలుకు సన్నాహాలు ప్రారంభించింది. అక్కడ ఆర్టీసీ ఆర్డినరీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ఈనెల 11 నుంచి దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించింది. అక్కడ ఈ పథకం ఆగస్టు 15 నుంచి అమల్లోకి రానుంది. అయితే ఇదేతరహా పథకాన్ని తెలంగాణలోనూ అక్కడికంటే ముందుగానే ప్రారంభించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించినట్టు తెలిసింది. పథకం అమలు సాధ్యాసాధ్యాలపై వెంటనే సర్వే చేపట్టి నివేదిక అందించాలని ఆయన అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య, ఉచిత పథకం అమలు చేస్తే ప్రభుత్వ ఖజానాపై పడనున్న భారం.. తదితర అంశాలపై అధికారులు అధ్యయనం చేస్తున్నట్టు తెలిసింది. తెలంగాణలో ప్రతిరోజు 40 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తుండగా.. ఇందులో సగానికి పైగా మహిళలుంటారు. పల్లె వెలుగుతోపాటు ఎక్స్‌ప్రెస్, మెట్రో, సూపర్ లగ్జరీ, గరుడ బస్సుల్లో ప్రయాణించేవారి సంఖ్య, అందులో మహిళా ప్రయాణికుల సంఖ్య.. తదితర వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. సర్వే నివేదిక అందాక ముఖ్యమంత్రి దీనిపై ఓ నిర్ణయం తీసుకోనున్నారు. పల్లెవెలుగు బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆర్టీసీకి రోజుకు రూ.15 కోట్ల ఆదాయం వస్తోంది. అయినా సంస్థకు రోజుకు రూ.2 కోట్ల నష్టాలు వస్తున్నాయి. రోజురోజుకూ ఈ నష్టాలు పెరుగుతూనే ఉన్నాయి. మరోవైపు ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, పీఆర్సీ పెండింగులో ఉన్నాయి. బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం ప్రారంభమైతే ఆర్టీసీకి ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించే అవకాశాలున్నాయి.

### మద్దతు లేకుంటే గెలుపు కష్టమే!

రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌పై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు సీఎం కేసీఆర్ ఇప్పటికే ప్రత్యేకంగా చేయించిన అనేక సర్వేల్లో స్పష్టమైంది. పార్టీకి చెందిన పులువురు సిటింగ్ ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందనే ఉంది. అవినీతి, భూకబ్జాలు లాంటి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు అనేకమంది ఉన్నారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి ప్రతి సమావేశంలోనూ పస్తావిస్తూ.. పద్ధతి మార్చుకోకుంటే ఈసారి సీటు దక్కదంటూ ఎమ్మెల్యేలను హెచ్చరిస్తూనే ఉన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల మద్దతు లేకుంటే మూడోసారి అధికారంలోకి రావడం అంత సులభం కాదని చెబుతున్నారు. ఇందులో భాగంగానే.. అధికారంలో ఉన్నందున ఇప్పటినుంచే మరిన్ని జనాకర్షక పథకాలను ప్రవేశపెట్టాలని సీఎం కేసీఆర్ యోచిస్తున్నారు. బీసీలకు రూ.లక్ష రుణం పథకాన్ని ప్రభుత్వం ఇప్పటికే తీసుకొచ్చింది. ఈ పథకంతో అత్యధిక జనాభా ఉన్న బీసీ వర్గానికి మరింత దగ్గర కావచ్చని కేసీఆర్ భావిస్తున్నారు.



## నిమ్స్ ప్రతిష్ఠను పెంచాలి: మంత్రి హరీశ్‌రావు

**మంత్రిని కలిసిన నిమ్స్ డైరెక్టర్ బీరప్ప**

హైదరాబాద్ , జూన్ 10: దేశంలోనే అత్యుత్తమ వైద్య సేవలు అందించే ఆస్పత్రిగా నిమ్స్‌ను అగ్రస్థానంలో నిలపాలని, ఆస్పత్రి ప్రతిష్ఠను మరింత పెంచేలా కృషి చేయాలని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పకు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సూచించారు. డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బీరప్ప మంత్రిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్, డైరెక్టర్ బీరప్పకు శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్య తెలంగాణ అనే సీఎం కేసీఆర్ ఆశయం మేరకు పనిచేసి, నిమ్స్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తనపై నమ్మకంతో నిమ్స్ డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు డాక్టర్ బీరప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఆ నమ్మకం నిలబెట్టెలా కృషి చేస్తానన్నారు. అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో ప్రజలకు మంచి వైద్య సేవలు అందిస్తామని ఆయన మంత్రికి వివరించారు.



## గిరిజన సంస్కృతిని కాపాడాలి: సత్యవతి

**చేతిపై కేసీఆర్ పేరు పచ్చబొట్టు వేయించుకున్న మంత్రి**

హైదరాబాద్, జూన్ 10: అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని కాపాడాలని గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గిరిజనుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని చెప్పారు. హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో నిర్వహించిన గిరిజన సాంస్కృతిక ఉత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. గిరిజనుల రిజర్వేషన్ల పెంపు కోసం నాడు ఎన్టీఆర్.. నేడు కేసీఆర్ మాత్రమే కృషి చేశారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 4శాతంగా ఉన్న గిరిజన రిజర్వేషన్లను ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక 6% చేశారన్నారు. తెలంగాణ సీఎం కేసీఆర్ మరో 4% పెంచి 10% చేశారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గిరిజన స్టాళ్లను సందర్శించారు. పచ్చబొట్టు వేసే స్టాల్ దగ్గరకు వెళ్లిన మంత్రి సత్యవతి..కేసీఆర్ పేరును తన చేతిపై పచ్చబొట్టు వేయించుకున్నారు. గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ప్రవేశపెడుతున్న పథకాలకు కృతజ్ఞతగా పచ్చబొట్టు వేయించుకున్నట్టు ఆమె తెలిపారు.

## నా 34 ఏళ్ల సర్వీసులో ఇంతటి అభివృద్ధిని ఎప్పుడూ చూడలేదు: సీఎస్



హైదరాబాద్: తన 34 ఏళ్ల సర్వీసులో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధిని గతంలో ఎప్పుడూ చూడలేదని సీఎస్ శాంతికుమారి అన్నారు. ప్రతి అధికారి, ఉద్యోగి అంకిత భావంతో పని చేయడమే ఈ అభివృద్ధికి కారణమని చెప్పారు. సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో తొమ్మిదేళ్లలో దేశంలో మరే రాష్ట్రం సాధించని విధంగా తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ఎంసీహెచ్‌ఆర్‌డీలో సుపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. నీటి పారుదల, వ్యవసాయం, ఐటీ, పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, సంక్షేమం, సుపరిపాలన, శాంతి భద్రతల పరిరక్షణ వంటి రంగాల్లో రికార్డు స్థాయిలో పురోగతి నమోదైందన్నారు.

## ఇస్తాంబుల్, డల్లాస్ అయిపోయినై.. ఇప్పుడు టోక్యోనా?: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైదరాబాద్, జూన్ 10: 'తెలంగాణలో ఇస్తాంబుల్, డల్లాస్, పారిస్‌ల భ్రమలు అయిపోయినై, ఇప్పుడు టోక్యో కూడానా?' అని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మంత్రి కేటీఆర్‌ను ప్రశ్నించారు. టోక్యో నగరంలా హైదరాబాద్ మారాలని మంత్రి కేటీఆర్ అన్న వ్యాఖ్యలపై ప్రవీణ్‌కుమార్ శనివారం ట్విటర్ వేదికగా స్పందించారు. 'టోక్యో పరిపాలనలో ఎప్పుడైనా రహస్య జీవోలను చూసింద్రా? చెరువుల్లో వేల కోట్ల కమీషన్లు తిని అక్రమ లేఅవుట్లు వేస్తరా? పాలకులు బినామీ కంపెనీలతో దోపిడీ సొమ్మును తెల్లదనంగా మార్చుకుంటరా? నకిలీ గ్రామసభలను పెట్టి ప్రాజెక్టుల పేరుతో పేదరైతుల భూములను గుంజుకుంటరా..? అంటూ మంత్రి కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. బీసీలను కేసీఆర్ సర్కార్ మోసం చేసిందని ట్విటర్‌లో ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. 'బీసీలకు సర్కారీ మోసం' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో ఇటీవల ప్రచురితమైన కథనాన్ని ట్విటర్‌లో షేర్ చేసి ఆయన వ్యాఖ్యలు చేశారు.



## రాష్ట్రంలో ఎండల తీవ్రత తగ్గట్లే!

**నేడు, రేపు కూడా ఎండలు ఎక్కువే..**

**వడదెబ్బతో ఒకరి మృతి**

హైదరాబాద్/ఖానాపురం జూన్ 10 : మృగశిర కార్తెలోనూ ఎండల తీవ్రత ఏ మాత్రం తగ్గట్లేదు. శనివారం కూడా సూరీడు తన ప్రతాపం చూపించాడు. అయితే అక్కడక్కడ ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడ్డాయి. ఉమ్మడి కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పెద్దపల్లి జిల్లా ఈసాలతక్కెళ్లపల్లి, ఆసిఫాబాద్ జిల్లా జంబుగలో 45.1, ఖమ్మం జిల్లా పమ్మిలో 44.6, జయశంకర్ జిల్లా మహాదేవ్‌పూర్‌లో 44.3 డిగ్రీలు నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆది, సోమవారాల్లో కూడా రాష్ట్రవ్యాప్తంగా 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. ఇటు నైరుతి రుతుపవనాలు కేరళలోని అన్ని ప్రాంతాలకు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు వ్యాపించినట్లు వివరించింది. కాగా, వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్‌నగర్‌కు చెందిన కూలీ యాకుబ్‌పాషా(46) వడదెబ్బ తగిలి మృతి చెందాడు.

# వైద్యరంగంలో రాష్ట్రం ఎంతో పురోగతిని సాధించింది

## 100 పడకల ఆసుపత్రికి శంఖుస్థాపన చేసిన మంత్రి తన్నీరు హరీష్ రావు

కూకట్‌పల్లి: కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ లో 100 పడకల ఆసుపత్రికి శనివారం ఆర్థిక, వైద్య శాఖ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు పాలొగని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం పేదల అభ్యున్నతి కోసమే పాటు పడుతున్నారని అన్నారు. ఇటీవల ఎర్రగడ్డలోని వెయ్యి పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అలాగే కూకట్ పల్లి లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎంతసేపు ప్రజల పక్షానే ఉంటారని, గత రెండు సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రి మరియు తన వెంట పడుతూ మా నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేయాలని తపన పడ్డారని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతినిత్యం పేదల గురించి ఆలోచించే గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అని మంత్రి కొనియాడారు. మొదటగా తాను పార్టీలోకి ఆహ్వానించినప్పుడు మా కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజల దాహార్తిని తీర్చాలని కోరిన వ్యక్తి కృష్ణారావు అని చెప్పారు. అంటే తన కోసం తాను ఏమీ కోరుకోకపోయినా ప్రతినిత్యం ప్రజల గురించి ఆలోచించే వారని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని



రంగాల్లో ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, ఇంటింటికి మంచినీరు, రైతులకు రైతుబంధు, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, వంటి పథకాలతో సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందన్నారు. నిరుపేద గర్భిణీ స్త్రీలకు ప్రసవం కోసం ప్రభుత్వాసు పత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, బిడ్డ కడుపున పడగానే ఆ తల్లికి పౌష్టికాహారం అందించేందుకు సరికొత్త పథకాన్ని తీసుకొస్తూ న్యూట్రిషన్ కిట్టు అందించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అలాగే తల్లి ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్ తదనంతరం గురుకుల విద్యాలయాలు, అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ తో రూ.1 లక్ష 116 రూపాయలతో నిరుపేదలకు ఏమి కావాలో పుట్టుక నుంచి వారి ఎదుగుదల వరకు అన్ని ఆలోచించిన గొప్ప నేత మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. అలాగే కేపిహెచ్బీ డివిజన్ లో నిర్మించబోతున్న 100 పడకల ఆసుపత్రిలో 35 మంది డాక్టర్లతో 89 మంది సిబ్బందితో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని అతి త్వరలోనే దీని నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ గా చెబుతున్న బీజేపీ సర్కార్ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఇటీవల తాను పర్యటించానని, అక్కడి ప్రజలను అడిగితే పది రోజులకు, వారం రోజులకు ఒకసారి మంచినీరు వస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. నిత్యవసరం ధరలు పెంచి, పెట్రోల్ డీజిల్ వంటి ఇంధన ధరలు కూడా చరిత్రలో ఎన్నడూ లేనంతగా పేదవాడి పై భారం మోపింది బీజేపీ సర్కార్ అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్, శంబీపూర్ రాజు, పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సతీష్ గౌడ్, ముద్దం నరసింహ యాదవ్, జూపల్లి సత్యనారాయణ, మహేశ్వరి శ్రీహరి, సబియా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, నరేంద్ర ఆచారి, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రభాకర్ గౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం

గోల్నాక :- జూన్ 10: గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కేసీఆర్ గారు దివ్యాంగుల ఆసరా పెన్షన్ రూ. 1000/- పెంచి, వచ్చే నెల నుండి రూ. 4,116/- ఇవ్వనున్నట్లు శుభవార్త ప్రకటించిన నేపథ్యంలో, ఈరోజు గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బీఆర్ఎస్ యువ నాయకులు, అడ్వకేట్ కాలేరు మణికాంత్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది దివ్యాంగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గెలువయ్య, ఆర్కే బాబు, రాము, లక్ష్మణ్, సురేష్ గౌడ్, సాయి, సంతోష్, వెంకటేష్, భీష్మ దేవ్, రమేష్ నాయక్, నిరంజన్, యాదగిరి, కర్ణాకర్, శివ కుమార్, బిక్షపతి, సరిత, శివ, శ్రవణ్ కుమార్, దివ్యాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గోన్నారు.



## మల్లికార్జున్ నగర్‌లో వైష్ణవి డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభం

### ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పోరేటర్లు పద్మ వెంకటరెడ్డి, అమృత

బాగ్ అంబర్ పేట:- జూన్ 10బీ (వాయిస్ టూ డే): బాగ్ అంబర్ పేటలో నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి డయాగ్నొస్టిక్ సెంటర్ ను అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు పద్మా వెంకట్ రెడ్డి, అమృత లతో కలిసి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలన్నారు. నాణ్యమైన సేవలు అందిస్తేనే పోటీ తత్వంలో నిలబడగలుగుతామని చెప్పారు. నిర్వాకుడు కళ్యాణి రవిశంకర్ మాట్లాడుతూ అన్ని రకాల వైద్య పరీక్షలు తమ డయాగ్నొస్టిక్ సెంటర్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నీలకర్ పుష్పలత, వి. కిషన్, సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రజాభీష్టం మేరకు అన్ని సమస్యలు పరిష్కరిస్తాం

### భరోసా యాత్రలో వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్‌పల్లి:స్థానిక బిజెపి నాయకులు మరియు ప్రజల యొక్క సహకారంతో విజయవంతంగా భరోసా యాత్ర బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ముందుకు సాగుతోంది. శనివారం 11వ రోజు హెచ్.ఏ.ఎల్ పార్క్ లోని వాకర్స్ తో కలిసి పార్క్ వద్ద నుంచి రాజరాజేశ్వరి వీధుల మీదుగా సమతా నగర్ కాలనీ వైపు భరోసా యాత్రను కొనసాగించారు. స్థానిక ప్రజలు మరియు పార్క్ కు వచ్చినటువంటి వాకర్స్ అందరూ కూడా వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి ఉత్సాహంగా భరోసా యాత్రలో పాల్గొన్నారు. అక్కడికి వచ్చినటువంటి ప్రజలు ఆయనతో మాట్లాడుతూ మీరు చేస్తున్నటు వంటి భరోసా యాత్ర ప్రజల్లో మంచి చైతన్యం కలిగిస్తుందని, మా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఈసారి మేమందరం కూడా బిజెపికి మద్దతునిస్తామని తెలియజేశారు. శనివారం కావడంతో భరోసా యాత్రలో ఎక్కువమంది ఐటి ఉద్యోగులు, స్థానిక యువకులు భరోసా యాత్రలో పాల్గొన్నారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ హెచ్.ఏ.ఎల్ కాలనీ, సమతానగర్ కాలనీ, రాజరాజేశ్వరి కాలనీలో భరోసా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, ఇక్కడ ఎక్కువమంది ప్రజలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మ్యాన్ హోల్స్ మూతలు సరిగ్గా లేక, కిందికి కూరుకుపోయి వాహన రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని, అదేవిధంగా జిహెచ్ఎంసి సిబ్బంది చెత్తను శుభ్రం చేసి అక్కడే వదిలేస్తున్నారని తెలియజేశారు. ప్రజలు చేసినటువంటి ఫిర్యాదులను అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్శనపల్లి సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, జిల్లా కార్యదర్శి వెంకట్ కాంత్ (పప్పు పటేల్), జిల్లా కిసన్ మోర్చా అధ్యక్షులు తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న : కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్ చెరు: అమీన్ పూర్ మండలం పటేల్ గూడెం గ్రామంలోని హరివిల్లు టౌన్ షిప్‌లో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పాల్గొని స్వామివారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ అశోక్, మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, నాయకులు సుధాకర్, రవీందర్, రవి గౌడ్, రమేష్, మహేష్, విజయ్, ఈశ్వర్ రెడ్డి, లక్ష్మణ్, రాజు, భిక్షపతి, శ్రీకాంత్, ఆలయ కమిటీ సభ్యులు మహేష్ పటేల్, భాస్కర్, రమేష్, కాలనీ వాసులు రాకేష్ రెడ్డి, ప్రవీణ్, ఎం ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి





మేడిపల్లి,జూన్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తూ, అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి దేశంలోనే నెంబర్ వన్ గా రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడిపల్లిలో శనివారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సంక్షేమ సంబురాల్లో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సమర్థవంతమైన పాలన అందిస్తూ ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి కూడా ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల భాగంగా వృద్ధులకు ప్రతి నెల 2000 రూపాయలు పెన్షన్, వితంతు,వికలాంగులకు పెన్షన్స్ సౌకర్యం 4000 రూపాయలను వచ్చే నెల నుంచి అమలు చేస్తున్నట్లు ప్రకటించడం హర్షదాయకమన్నారు. గతంలో మేడ్చల్ ప్రాంతంలో తాగు నీళ్లకు ఎన్నో ఇబ్బందులు జరుగుతుండేవని, నేడు ప్రతి చెరువులో నిండుగా రావడం, ప్రపంచం గర్వపడేలా మిషన్ భగీరథ ప్రాజెక్టు నిర్మాణంతో ప్రతి ఇంటికి ప్రతి వాడకు తాగునీరు సమృద్ధిగా అందిస్తున్నామని ఆయన వివరించారు. పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అయ్యాక 141 మునిసిపాలిటీలో నెంబర్ వన్ మున్సిపాలిటీగా పేరు రావడం సంతోషకరమన్నారు. పిర్జాదిగూడ మున్సిపాలిటీలో అభివృద్ధిలో భాగంగా మార్కెట్ యార్డ్ లు, ముస్లింలకు,హిందువులకు క్రిస్టియన్ సోదరులకు గ్రేవియార్డును ఏర్పాటు చేసిన ఘనత పీర్జాదిగూడకే దక్కిందన్నారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ లో 26 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధి పనులు, వేగవంతంగా జరుగుతున్నాయని ఆ ఘనత రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కే దక్కిందన్నారు.

మేయర్ గా జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మన కార్పొరేటర్లంతా ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధిలో ముందంజలో ఉన్నారని, ఈ మున్సిపాలిటీ లోనే 2500 మంది వృద్ధులకు పెన్షన్ సౌకర్యం అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వందే అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ, పిర్జాదిగూడ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు అధికారులు నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన బోరబండ ఇన్స్పెక్టర్ రవికుమార్

జూబ్లీహిల్స్ జూన్ 10( వాయిస్ టుడే): బోరబండ పోలీస్ స్టేషన్ పరిధి బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను క్రొత్త బోరబండ పోలీస్ స్టేషన్ కి కౌన్సిలింగ్ నిమిత్తం పిలిపించిన బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కామల్ల రవికుమార్. రౌడీ షీటర్ల ను ఉద్దేశించి సిఐ గారు మాట్లాడుతూ రానున్న పండుగలు ఈవెంట్ల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దు అదేవిధంగా ఎలాంటి ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని, అలాంటి పనులు చేసిన వారి పట్ల తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించి పంపించి వేసినారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు మరియు సందేహాలు ఉన్నా డైరెక్ట్ గా వచ్చి గాని,ఫోనులో గాని చెప్పుకోవచ్చని సిఐ గారు తెలియజేశారు. ఇందులో ఎస్సైలు మహేష్ , స్వప్నారెడ్డి పాల్గొన్నారు.



## తోటకి అండగా ఆంధ్ర సిటిజన్ ఫోరమ్

### ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట చంద్రశేఖర్‌కి ఆత్మీయ సన్మానం


హైదరాబాద్ న్యూస్: ఆంధ్ర సిటిజన్ ఫోరమ్ కమిటీ సభ్యులు ల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ కి సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకి హైదరాబాద్ కార్యకర్తలతోపాటు కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జులు హాజరయ్యారు. ఎప్పుడైతే తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి దిశలో ఉన్నదో అప్పటినుండి ఆంధ్రప్రదేశ్ కూడా అభివృద్ధి చెందాలని కెసిఆర్ తీసుకున్న నిర్ణయంలో మంచి నాయకుడిని ఉంచాలని అనే ఆలోచనతో డాక్టర్ తోట చంద్రశేఖర్ కి బాధ్యతలు అప్పజెప్పడం ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఒక నమ్మకాన్ని నిలిచిందని చెప్పవచ్చు. ఇటు టిడిపి కావచ్చు జగన్ ప్రభుత్వం చెప్పిన మేని ఫెస్టివల్ ఒక్కటి కూడా అమలు కాలేదని తోట చంద్రశేఖర్ ప్రజలకి వివరించారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రజలకి అండదండగా నిలుస్తానని కొన్ని సందర్భాల్లో చెప్పడం జరిగింది. ప్రపంచంలోనే రాజధాని లేని రాష్ట్రంగా జగన్ మోహన్ రెడ్డి పరిపాలిస్తున్నాడు కొనియాడారు. రోజురోజుకీ ఆంధ్ర ప్రదేశ్ నుండి తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీలో భారీగా చేరికలు జరిగాయి.

## కార్పొరేటర్ బోడిగే స్వాతి కృష్ణా గౌడ్‌కి సన్మానం





మేడిపల్లి, జూన్,11 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు తెలంగాణ సుపరిపాలన దినోత్సవం పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్ వి ఎం హోటల్ లో సూపరిపాలన దినోత్సవ వేడుకల్లో పాలకవర్గము మరియు వివిధ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌరవ మేయర్ శ్రీ జక్కా వెంకట్ రెడ్డి, మరియు కమిషనర్ వంశీకృష్ణ చేతుల మీదుగా 5వ డివిజన్ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్టపన పూజా లో పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



పిర్జాదిగూడ, జూన్ 11 (వాయిస్ టుడే ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని (సి పి ఆర్ ఐ ) రోడ్డు యందు శ్రీ కార్యసిద్ధి వినాయకుని ఆలయం, స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి , కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ , మరియు స్థానిక కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హీరో బాలకృష్ణ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి: నందమూరి వంశోద్ధారకుడు హీరో బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు కూకట్ పల్లి జేఎన్టీయూ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాలకృష్ణ అభిమానులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు 63 కిలోల కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. బాణాసంచా కాల్చుతూ జై బాలయ్య, బాలయ్య బాబు తోపు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. స్థానిక గణపతి ఆలయంలో బాలకృష్ణ పేరు మీద అభిమానులు అర్చన నిర్వహించారు. ఈ వేడుకల్లో ఈదర చంద్రవాసు, అట్లూరి దీపక్, ఆర్ కె చౌదరి, చెరుకూరు రవి సందీప్ వర్మ, సాయి కిరణ్, శివ సాయి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

## ఎంసిహెచ్ కాలనీలో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్ పేట:- జూన్ 10బీ (వాయిస్ టూ డే): అంబర్పేట్ డివిజన్ ఎంసిహెచ్ కాలనీలో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ గారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ దృష్టికి కాలనీ ప్రజలు డ్రైనేజీ సమస్యను వివరించగా వెంటనే సమస్యను పరిశీలించి సంబంధిత సిబ్బందిని పిలిపించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించడం జరిగింది, మరియు అపరిశుభ్రంగా ఉన్న పరిసర ప్రాంతాలని పారిశుద్ధ సిబ్బందిచే క్లీన్ చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ ఉమేష్, స్థానిక బస్తీ ప్రజలు రహీం,లాహపూర్,జహంగీర్, నజీమ్,గని,మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగు సతీష్ గౌడ్,రఫిక్,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ కె. పద్మావతి డిపి రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన దినోత్సవం

బాగ్ అంబర్ పేట:- జూన్ 10: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, ఈరోజు బాగ్ అంబర్పేట మాజీ కార్పొరేటర్ కె. పద్మావతి డిపి రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన దినోత్సవాన్ని డిడి కాలనీ వాటర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా డీజీఎం విష్ణువర్ధన్‌రావు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణ, లక్ష్మణ్ మరియు సిబ్బంది సేవలను గుర్తించి పద్మావతి డిపి రెడ్డి వారిని ఘనంగా సత్కరించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన జరుగుతున్నది అన్నారు. ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గిరిధర్ గౌడ్, హబీబ్ ,అంజి మరియు మహిళా నాయకురాలు స్రవంతి, వాణి, అనసూయమ్మ పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం 11 జూన్ 2023



## మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో హజ్ యాత్రికులను సన్మానించిన వాకిటి శ్రీహరి

మక్తల్ జూన్ 10 (వాయిస్ టుడే): మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు హజ్ యాత్రకు వెళ్తున్న సయ్యద్ భక్తవార్ మరియు ఎండి షఫీ గార్లను మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరుపున నారాయణపేట జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి నరసింహులు, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, నాగేందర్, నూరుద్దిన్, అబ్దుల్ రెహ్మాన్, వసమొద్దిన్, ఫాయాజ్, మహమ్మద్, చెన్నయ్య గౌడ్, గుంతలి రవి కుమార్ రాజేందర్, ఇబ్రహీం మరియు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంపు



మక్తల్ జూన్ 10 (వాయిస్ టుడే): జక్లైర్ గ్రామములో భావన నిర్మాణ కార్మికులకు ప్రగతిశీల తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఇఫ్టు) కార్మికులని ఆదుకోవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ లకు పోరాటం చేస్తే లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ క్యాంపులో50 టెస్టులు ఉచితంగా చేస్తారు. ఈ క్యాంపును గ్రామ సర్పంచ్ నర్సింలు మరియు భవన నిర్మాణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎల్కోటి చెన్నప్ప ప్రారంభించారు. కార్యక్రమంలో క్యాంప్ జిల్లా కోఆర్డినేటర్ నాయుమ్,గ్రామ కరోబార్ సిద్దు,బాలరాజు, ఆనంద్ కావలి బాలప్ప మరియు గ్రామ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు

## ఈనెల 12న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్



మక్తల్ జూన్ 10 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 12న సోమవారం తెలంగాణ రన్ మక్తల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మక్తల్ నల్లజానమ్మ గుడి నుండి అంబేద్కర్ చివరస్త వరకు పరుగు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్సై పర్వతాలు, విశ్రాంత పీఈటి,బి.గోపాలం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ తెలంగాణ పరుగును ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఉదయం 6 గంటలకు నలజానమ్మ గుడి దగ్గర పరుగును ప్రారంభిస్తారని వారు తెలిపారు. మక్తల్ మండలంలోని పీఈటీలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, యువతి యువకులు, విద్యార్థులు, బాలబాలికలు, ఆసక్తి గల వారందరూ అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ పరుగును విజయవంతం చేయగలరని వారు కోరినారు.

## తెలుగుదేశం పార్టీ భువనగిరి నియోజకవర్గ



## ఇన్చార్జిగా మన్నె సంజీవరావు గారు నియమాకం

భువనగిరి: తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుండి పార్టీ కోసం వివిధ హోదాల్లో పనిచేసిన న సేవకు గుర్తించి ఈరోజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ గారు భువనగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా నియాక పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు అధికార ప్రతినిధి ఎలిమినేటి సుధాకర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి జంగారెడ్డి భువనగిరి పార్లమెంటుకు తెలియ యువత ప్రధాన కార్యదర్శి రేగు బీరప్ప భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ వలిగొండమండల పార్టీ అధ్యక్షులు కల్లూరు నవీన్ కుమార్ పోచంపల్లి పట్టణ అధ్యక్షులు మీసాల నరసింహ బైర్ లక్ష్మయ్య పోచంపల్లి సీనియర్ నాయకులు నల్ల రాజు యాదవ్ బీబీనగర్ మండల నాయకుడు భాస్కర్ రెడ్డి పట్టణ సీనియర్ నాయకులు రత్నపురం నరసింహ లక్ష్మారెడ్డి బాలయ్య పాల్గొన్నారు.

## చెరువులో ఒండ్రు మట్టిని తవ్వేస్తున్నారు



మక్తల్ జూన్ 10 (వాయిస్ టుడే): మక్తల్లో ప్రసిద్ధిగాంచిన పెద్ద చెరువు నుంచి ఒండ్రు మట్టిని ఏలాంటి అనుమతులు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా ఇటుక బట్టీలకు టిప్పర్లతో తరలిస్తున్నారు. రైతు పంట పొలాలకు తరలించాల్సిన ఒండ్రు మట్టిని ఇటుక బట్టీలకు తరలించడం ఇదేమి చోద్యం అని చెరువు ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒండ్రు మట్టిని ఇటుక బట్టీలకు తరలించడం ద్వారా రైతుల పంట పొలాలకు మొండిచేయిగా మిగులుతుంది, కొద్దిపాటి అధికార యంత్రంగంతో అనుమతులు పొంది రాత్రింబగళ్లు విరామం లేకుండా ఎన్ని టిప్పర్లకు అనుమతులు ఉన్నాయో ఎన్నింటినీ తరలిస్తున్నారో తేడా లేకుండా తరలించడం సమంజసం కాదనీ , ఎలాంటి లెక్క పత్రం లేకుండా అధికార పార్టీ అండదండలతో ఒండ్రు మట్టి తరలింపు జరుగుతుందని ఆపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న ఒండ్రు మట్టిని ఆపాలని కోరారు

# స్వరాష్ట్రంలో సుపరిపాలన

### దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కొత్తపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంత్రి గంగుల




కరీంనగర్ జూన్ 10(వాయిస్ టుడే )ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబడ్డ తెలంగాణ స్వరాష్ట్రంలో సుపరిపాలన అందిస్తుందని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు శనివారం కరీంనగర్ నియోజకవర్గం లోని కొత్తపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ అధ్యక్షతన నిర్వహించిన సుపరిపాలన వేడుకల్లో మంత్రి పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా .కొత్తపల్లిలో జరిగిన అభివృద్ధి పై సుదీర్ఘంగా చర్చించారు. కొత్తపల్లి మండలంగా అవతరించక ముందు ఎలా ఉండేది... మండలంగా ఏర్పడిన తర్వాత ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. వైకుంఠ ధామాలు... హరితహారం... ఇతరాత్ర అభివృద్ధి కార్యక్రమాల పై కులంకశంగా చర్చించారు. స్వయం పాలనలో తీసుకున్న చర్యలతో కొత్తపల్లి మండలం ఇప్పటి వరకు 2 సార్లు ఉత్తమ మండలంగా అవార్డులందుకుందని ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా భాగస్వామ్యంతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన చేరుకున్నదని అన్నారు. గ్రామ పంచాయతీలకు పలు సంస్కరణలతో సమృద్ధిగా నిధులు, విధులు ఇవ్వడంతో అభివృద్ధి అద్భుతంగా కొనసాగుతున్నదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చారిత్రాత్మకంగా ప్రగతి పథం లో పల్లెలు నడుస్తున్నాయి. మౌలిక సదుపాయాలతో గ్రామాల్లో సకల సౌకర్యాలు ఏర్పాటు అయ్యాయి. ఉమ్మడి పాలనలో అధోగతిలో గ్రామాలు ఉండేవి. విధులు, నిధులు ఉండేవి కావని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్.. జడ్పిటిసి పిట్టల కరుణ- రవీందర్ జడ్పీ కోఆప్షన్ సభ్యులు సాబీర్ పాషా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్..ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్వో వెంకట్ రెడ్డి ,, ఎంపీటీసీలు సర్పంచులు పలువురు అధికారులు పాల్గొన్నారు



## ఇల్లంతకుంటలో ఘనంగా పేదల పెన్నిధి డాక్టర్ కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేదల పెన్నిధి,కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.అనంతరం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు కోసం అనేక సంవత్సరాలుగా మానకోండూర్ నియోజకవర్గంలో పదవులు లెకున్నా ప్రజాసేవ చేయలని పరితపిస్తు నిత్యం ప్రజల కష్టాసుఖల్లో పాల్గోంటున్న నాయకుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారయణ కొనియాడారు .వచ్చే ఎన్నికల్లో స్థానిక నాయకుడు నియోజకవర్గ బిడ్డ కవ్వంపల్లి సత్యనారయణ ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటమాని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల వెంకటి, అంతగిరి బాలపోచయ్య , సినియర్ నాయకులు ఓగ్గు రమేష్, యసి సి సేల్ అధ్యక్షుడు రాజేశం,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షడు ఏర్రోజు సంతోష్, ప్రదాన కార్యదర్శి కుంటల శేఖర్,యసి సి సేల్ జిల్ల నాయకులు బడుగు లింగం,గైని శ్రీనివాస్,దూస రాజు , వద్దే శ్రీనివాస్క రెడ్డి, రాజేందర్ రెడ్డి, అశోక్, హరీష్, సంపత్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు సత్యరెడ్డి, తిరుపతి రెడ్డి, శివ రెడ్డి, రాజేశ్వరి, దాసు, శ్రీనివాస్, వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలలో మున్సిపల్ సుపరిపాలన కార్యక్రమం




చేవెళ్ల, జూన్ 10, వాయిస్ టుడే: రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శంకర్పల్లి మున్సిపాలిటీలో శనివారం మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో సుపరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు స్థానిక కౌన్సిలర్ చంద్రమౌళి, కోఆప్షన్ మెంబర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలియజేశారు. గ్రామపంచాయతీ గా ఉన్న సమయంలో పారిశుద్ధ్యం నిర్వహణ, ప్రస్తుతం చేసిన అభివృద్ధి గురించి వివరించారు. రాబోవు రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని రకాలుగా మున్సిపాలిటీ ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీ కాబట్టి మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు పెండింగ్లో ఉన్నప్పటికీ రాబోవు రోజుల్లో అన్ని రకాలుగా ముందుకు సాగుదాం అని తెలిపారు.

## మాదాపూర్ లో ఘనంగా చత్రపతి శివాజీ, చాకలి ఐలమ్మ, కొమురం భీం విగ్రహాల ఆవిష్కరణ

### విగ్రహాలను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూన్ 10: సోన్ మండలంలోని మాదాపూర్ గ్రామంలో శనివారం చత్రపతి శివాజీ, కొమురం భీం, చాకలి ఐలమ్మ విగ్రహాలను బిజెపి నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. బిజెపి కార్యకర్తలు ఏలేటి మహేశ్వర్ రెడ్డిని ఘనంగా స్వాగతించారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి మొదటగా హనుమాన్ విగ్రహానికి పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా బైక్ ర్యాలీలో పాల్గొని గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహాలకు, మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయక్ పోడు సంఘ పెద్దలతో కలిసి కొమురం భీం విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ, చత్రపతి శివాజీ అలా



ముసుగులను తొలగించి విగ్రహావిష్కరణ చేశారు. చాకలి ఐలమ్మ, కొమురం భీం, చత్రపతి శివాజీ విగ్రహాలకు పూల మాలలు వేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చత్రపతి శివాజీ, కొమురం భీం, చాకలి ఐలమ్మ లను ఆదర్శంగా తీసుకోవాలని, చత్రపతి శివాజీ హిందూ ధర్మాన్ని కాపాడడానికి పోరాడిన వ్యక్తి అని, అలాగే కొమురం భీం ఆదివాసీల హక్కుల పోరాటానికి పాటుపడిన వ్యక్తి అని, తెలంగాణ ఉద్యమంలో ముఖ్యపాత్ర వహించిన మహిళ చాకలి ఐలమ్మ అని అన్నారు. అలాగే తెలంగాణలో నియంతృత్వ పాలన పోవాలంటే బిజెపి అధికారంలోకి రావాలని, రాబోయే కాలంలో తెలంగాణ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత బిజెపికి ఉందని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రావుల రామనాథ్, అయ్యన్న గారి భూమన్న, మల్లికార్జున్ రెడ్డి, మెడిసెమ్మరాజు, మేక ప్రేమ్ కుమార్, మర గంగారెడ్డి గడ్డం నరసయ్య హైమత్ నాయుడు మురళి మాదాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మన పాలన దేశానికే ఆదర్శం





జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 10,23)వాయిస్ టుడే :తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో తెలంగాణ సుపరిపాలన దినోత్సవం నిర్వహించినారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ ,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ,జెడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి దావ వసంతసురేష్ ,కలెక్టర్ యాస్మిన్ భాషా ,ఎస్పీ భాస్కర్,అదనపు కలెక్టర్లు బి యస్ లత ,మంద మకరంద్ ,డీసీఎంస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చీటీ వెంకట్ రావు, మున్సిపల్ చైర్మన్లు, జెడ్పీటీసీలు,ఎంపీపీలు,సర్పంచ్లు, కౌన్సిలర్లు మరియు వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిపాలన దినోత్సవం సందర్భంగా చిన్న రాష్ట్రాలే పరిపాలన సౌలభ్యానికి మైలురాయి అని చెప్పిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ కి, రాజ్యాంగంలోనే ఇలాంటి చిన్న రాష్ట్రాల అవతరణ కొరకు ఆర్టికల్-3ని పొందుపరిచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి దీన్ని అమలుపరిచి రుజువు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవలసిన గురుతర బాధ్యత మనపై ఉన్నది! అన్నారు.పరిపాలన సంస్కరణలతో తెలంగాణను ప్రగతి పథంలో నిలిపిన సీఎం కేసీఆర్ కొట్లాడే తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలో 9 ఏళ్లలో ఎన్నో అద్భుతాలు సృష్టించింది.గత పాలకుల పాలనలో 200 పెన్షన్లు 2000 రూపాయలు చేసిన ఘనత కేసీఆర్ ది. తండాలను గ్రామపంచాయతీలుగా చేసి పరిపాలనను సౌలభ్యం చేసిన ఘనత కేసీఆర్ ది.మండలాలను పెంచి పరిపాలనను సౌలభ్యం చేసింది మన ప్రభుత్వం,పరిపాలన సౌలభ్యం కోసం నూతన కలెక్టరేట్ కార్యాలయలను, నూతన ఎస్పీ కార్యాలయాలను ఆధునిక అంగులతో నిర్మించిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. 2014 కంటే ముందు పరిపాలనను 2014 తర్వాత జరిగిన పరిపాలనను గమనించాలి అని గత ప్రభుత్వాలు ఎందుకు ఇంత పరిపాలన చేయలేకపోయారో ప్రజలు గమనించాలి అని,తెలంగాణలో జరుగుతున్న పరిపాలనను ఎన్నో రాష్ట్రాలు ప్రశంసిస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమంతో పాటు సుపరిపాలనకు పెద్దపీట. ప్రజల వద్దకు పాలన అందించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామి.భవిష్యత్తు సవాళ్లకు సుపరిపాలన దీటైన జవాబు అని అన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంతో పాటు సుపరిపాలనకు పెద్దపీట

**ప్రజల వద్దకు పాలన అందించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామి! .. భవిష్యత్తు సవాళ్లకు సుపరిపాలన దీటైన జవాబు**

రాజన్న సిరిసిల్ల, జూన్ 10 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లాకు సుపరిపాలన సౌలభ్యం లో దేశ, రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందినందుకు జిల్లా పరిపాలన యంత్రం గానికి అభినందనలు ఎమ్మెల్యే రమేష్ బాబు

మాట్లాడుతూ సుపరిపాలన దినోత్సవం నిర్వహించు కుంటున్న ఈ కార్యక్రమంలో ఇద్దరు వ్యక్తులను తప్పకుండా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని వారిలో మొదటి వ్యక్తి ప్రత్యేక రాష్ట్రం కావాలని అయితేనే అభివృద్ధి జరుగుతుందని ఎన్నో పోరాటాలు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ మన రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారు. రెండవ వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సంస్కరణలు ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం సాదించుకున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ నూతన సంస్కరణలు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి సాదించామని అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి ఎందుకంటే ప్రజలు సమస్యలతో ప్రజా ప్రతినిధుల వద్దకు వస్తారు మేము అధికారులకు చెప్పి సమస్యలను పరిష్కరిస్తామని బాధ్యత మనపై ఉండాలి. అందుకే అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయం తో పని చేసి సమస్యలను సమస్యలను పరిష్కరించాలనే బాధ్యతతో పనిచేయాలి.సమస్యలతో ప్రజలు మన వద్దకు వచ్చినప్పుడు ఆ సమస్యను పరిష్కరిస్తామా లేదా అని జవాబుదారీతనంతో వారికి చెప్పాలి అప్పుడే వారికి భద్రత కలుగుతుందని జవాబుదారీతనంతో మనం పని చేయాలి.

చాలావరకు పేదలు నిరక్షరాస్యులు సమస్యలతో మన దగ్గరికి వస్తారు వారికి ఆ ఆ సమస్యను పరిష్కరించాలంటే



ఏ పత్రాలు అవసరం ఎలా అప్లై చేసుకోవాలి ఇలాంటి విషయాలు వారి చెప్పి వారిని చైతన్య పరచాలి. వారికి సమస్యపై అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలి.

పేదలకు నష్టపోయిన వారి వైపు ధైర్యంగా ఉన్నప్పుడు ఈ పరిపాలన సౌలభ్యాలు అన్ని విజయవంతం అవుతాయి. ప్రజలకు నమ్మకం పెరిగింది భవిష్యత్తులో మరింత నమ్మకం పెరిగి వారికి న్యాయం జరుగుతుంది. కొన్నిసార్లు న్యాయం ఉన్న ధర్మం గెలవలేని పరిస్థితి ఉంటది అలాంటప్పుడు వారికి న్యాయం చేసే దిశగా మనం పని చేయాలి. మనం చేసే పనుల్లో పారదర్శకత కావాలి, పారదర్శకత కావాలి కాబట్టి మనం సంస్కరణలు చేసుకున్నాం. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలెక్టర్ ని కలిసే పరిస్థితి చాలా తక్కువ. 52 మండలాలు ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా మండలానికి కలెక్టర్ రావాలంటే మూడు నాలుగు నెలలు పట్టేది. అలాంటిది ఇప్పుడు చిన్న జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ ని కలిసి సమస్యను పరిష్కరించుకుంటున్నాం. వీటిని కలిసికట్టుగా అధికార యంత్రాంగం మరియు ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అమలుపరిచి ప్రజాసేవకు సంపూర్ణంగా అంకితమవుదాం.ఈ కార్యక్రమంలో జెడ్.పి చైర్మన్ న్యాలకొండ అరుణ, కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్.పి అఖిల్ మహాజన్, టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, గ్రంథాలయ చైర్మన్ ఆవునూరి శంకరయ్య , మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, రామతీర్థపు మాధవి, అడిషనల్ కలెక్టర్లు కిమ్యా నాయక్, సత్య ప్రసాద్ , ఆర్.డి.ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం వ్రత మండపంలో అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు,దేవస్థానం ఈవో గీత,ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు. - వాయిస్ టుడే ప్రతినిధి, భువనగిరి

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

**- డీఎస్పీ నాగేంద్ర చారి**



రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జూన్ 10 (వాయిస్ టుడే): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో డిఎస్పి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో పట్టణ సీఐ ఓ వెంకటేష్ వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుండి తిప్పాపూర్ వరకు హెల్మెట్ ధరించి,హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు.హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి అత్యవసర సమయంలో అస్పత్రులకు చేర్పించి ప్రజల ప్రాణాలు కాపాడిన వారికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవార్డులు అందిస్తామని వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి, సీఐ వెంకటేష్, ఎస్ఐ వెంకటరాజం, ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ కుమార్, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పట్టణ యువకులు పాల్గొన్నారు.




## పల్లె ప్రకృతి వనమా.. పిచ్చి మొక్కల వనమా

**అభివృద్ధికి ఆమడ దూరంలో పల్లె ప్రకృతి వనం పేరుకు మాత్రం పెద్ద**

**ఎండుతున్న మొక్కలు**

దుబ్బాక (వాయిస్ టుడే) : జూన్ 10 సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన హరితహారం లో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక హరితహారం తీరని పచ్చదనం చేయాలని సంకల్పంతో మొక్కలు నాటుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి గ్రామానికి మొక్కలు నాటడానికి నిధులు, ఎన్.ఆర్.ఈ.జీ .ఎస్. నుంచి గాని స్టేట్ ఫైనాన్స్ నుంచి గాని మంజూరు చేసుకోమన్నారు. కానీ దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని చూస్తే అది పల్లె ప్రకృతి వనమా లేక పిచ్చి మొక్కల వనమా అని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్యం తో ప్రభుత్వం యొక్క లక్ష్యాన్ని నీరు కారుస్తున్నారు. మహంకాళి దేవాలయము వద్ద ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని ప్రజాప్రతినిధులు అధికారులు పల్లె ప్రకృతి వనాన్ని సంరక్షించే బాధ్యతలు గాలిలో దీపాల వదిలేశారా..? అంటూ పలువురు బహిరంగనే విమర్శలు చేస్తున్నారు. వెళ్ళామా లేదా అన్నట్టు అమాస పున్నానికి ఒక్కసారి వెళ్లి పల్లె ప్రకృతి వనంలో అక్కడక్కడ గడ్డి తీసి నీరు 2 నెలల కోక్కసారి నీళ్లు పోస్తున్నారు. తప్ప పూర్తిస్థాయిలో దానికి ఒక రూపాన్ని తీసుకు రాలేకపోతున్నారంటూ. పలువురు హేళన చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వం యొక్క ప్రతిష్టను నీరు కార్చకుండా మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు..

# దేశంలో బిసి యాక్షన్ ప్లాన్ అమలు చెయ్యని రాష్ట్ర ప్రభుత్వం ఉంది అంటే అది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్వయం ఉపాధి కల్పన ద్వారా ఎవ్వరికీ కూడా ఉపాధి కల్పించలేదు**

**మంత్రి కొప్పుల ఈశ్వర్ జగిత్యాల జిల్లాకు మంత్రిగా ఉండి జిల్లాలో ఉన్న చెక్కర ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడం లేదు**

జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 10,23)వాయిస్ టుడే :జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో మాజి మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి-జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.వారు మీడియా సమావేశములో మాట్లాడుతూ

కాలేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి తెలంగాణ రాష్ట్ర నీటి ప్రయోజనాలను శాశ్వతంగా బలిపెట్టడం జరుగుతుంది అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తుమ్మడిహాట్టి కేంద్రంగా ప్రాణహిత జలాలను మళ్లింపజేసి ఒకే లిఫ్ట్ తోని ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా 16 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాలని 38వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్ట్ నీ రూపొందించడం జరిగిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ తన సొంత ఇంజనీరింగ్ ఆలోచనతో ఒక లిఫ్ట్ తో వచ్చే నీటికి మరో రెండు లిఫ్టులు అదనంగా చేర్చి నిర్మాణ భారాన్ని తెలంగాణ ప్రజానీకంపై శాశ్వతంగా మోపడం జరిగింది అని అన్నారు.దశాబ్ధకాలం గడుస్తున్న మెడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేశారు తప్ప దాని ఎగువన



నీటి లభ్యత ఉన్న తుమ్మడి హెడ్డి ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆపివేశారని,తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో దళిత బంధు ని ఎందుకు దూరం చేశారు.ఇప్పుడు కొత్తగా బిసి బంధు అని తెరముందుకు తీసుకురావడం జరిగిందన్నారు.దేశం లో బిసి యాక్షన్ ప్లాన్ అమలు చెయ్యని రాష్ట్ర ప్రభుత్వం ఉంది అంటే అది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనాని,రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్వయం ఉపాధి కల్పన ద్వారా ఎవ్వరికీ కూడా ఉపాధి కల్పించలేదన్నారు.మంత్రి కొప్పుల ఈశ్వర్ జగిత్యాల జిల్లాకు మంత్రిగా ఉండి జిల్లాలో ఉన్న చెక్కర ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడం లేదు.దాని వల్ల ఇటు రైతాంగానికి అటు కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, వెల్గటూర్ గ్రామ సర్పంచ్ మురళి, ఉదయ్, సందీప్, తిరుపతి, వెంకట స్వామి, శ్రీనివాస్,వినెంక శ్రీనివాస్, లక్ష్మణ్, శశి, జనార్ధన్, శ్రీధర్,హరి, నరేష్, సురేష్, నర్సయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## స్వీయ రక్షణతో పాటు కుటుంబం క్షేమం కోసం హెల్మెట్ ధరించండి

**ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటించాలి**

**ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల, జూన్ 10 (వాయిస్ టుడే): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పునస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ సిరిసిల్ల పట్టణంలో జిల్లా పోలీస్ కార్యాలయం నుండి గాంధీ,అంబేద్కర్,గోపాల్ నగర్, కొత్త బస్టాండ్,నేతన్న చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరై బైక్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,వాహనదారులు చేసే చిన్న చిన్న తప్పిదాల కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా వాహనదారులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం తనవంతు బాధ్యత గుర్తించాల్సిన అవసరం వుందని. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించి వాహనాలను నడపడం ఒక హీరోయిజంగా భవించవద్దని, అలసత్వం వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ముఖ్యంగా తమ కుటుంబ క్షేమం కన్నా మన క్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేనని ప్రతి వాహనదారుడు క్రమశిక్షణతో వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు.వాహనదారులు జరిమానాలు పడ్డాయని అనుకోకుండా వుండాలంటే ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అలాగే రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన ద్వీచక్రవాహనదారులు మరణించడం జరుగుతోంది. కావున, ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని అన్నారు.ప్రతి ఒక్కరు ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్ లను వాడాలని తక్కువ ధర గలా హెల్మెట్ లను వాడటం వలన కలుగు అనర్ధాలను వివరించారు.హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు అవగాహన కల్పించి హెల్మెట్ లను ఎస్పీ అందజేశారు.జిల్లాలో హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు. ర్యాలీలో డిఎస్పీ రవి కుమార్, సి.ఐ లు అనిల్ కుమార్, ఉపేందర్, ఆర్.ఐ యాదగిరి,ఎస్.ఐ లు సిబ్బంది యువకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించాలి

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్**

భువనగిరి, జూన్ 10 (వాయిస్ టుడే): గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ మాణిక్యరావు ఠాక్రే ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రాలలో మండల స్థాయిలో పట్టణ స్థాయిలో గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కోసం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అనునిత్యం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పించాలనిఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతున్న కాంగ్రెస్ కార్యకర్తలపై అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీసులు కుమ్మక్కై అక్రమ కేసులు పెట్టి జైలు లలో నిర్బంధిస్తున్నారు టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వ సమావేశాలు నిర్వహించిన చోట కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించిన నిలదీసిన అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అక్రమ కేసులు మోపపడిన కాంగ్రెస్ కార్యకర్తలకు సరైన భరోసా కల్పించాలని రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్యకర్తలపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేస్తామని కాంగ్రెస్ కార్యకర్తలకు భరోసా కల్పించాలని ఆయన వివరించారు. అందుకు స్పందించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇన్చార్జ్ మాణిక్యరావు ఠాక్రే స్పందించి తెలంగాణ ప్రభుత్వం పైన ఎక్కడపడితే అక్కడ ప్రశ్నించాలని, నిలదీయాలని, ప్రజా ఉద్యమాలు చేపట్టాలి, ధర్నాలు ఆందోళనలు రాస్తారోకోలు చెయ్యాలని ప్రజలతో మమేకమై పోరాడుతూనే ఉండాలని, అంటూ రానున్న ఎన్నికలలో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే కాంగ్రెస్ కార్యకర్తలపై ఉన్న కేసులన్నీ ఎత్తివేస్తామని ఆయన కార్యకర్తలకు హామీ ఇచ్చారు.

## దుబ్బాక నియోజకవర్గం వాలీబాల్ పోటీలను ప్రారంభించిన మామిడి మోహన్ రెడ్డి



దుబ్బాక (వాయిస్ టుడే) : జూన్ 10, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం మిడిదొడ్డి మండల కేంద్రంలో నిజోకవర్గ వాలీబాల్ పోటీలను దుబ్బాక నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది, యువకులు క్రీడాలలో పాల్గొనడంతో పోటీ తత్వాన్ని అలవాటు చేశాయని జీవితంలో కూడా పోటీ తత్వాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి, మాట్లాడుతూ యువకులు ఆటలతో క్రమశిక్షణ నైపుణ్యాత అనేది పెరుగుతుందని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి మాట్లాడుతూ ఆటల వల్లనే యువకులు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నంట బాపిరెడ్డి, యువజన నాయకులు కుమార్, రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, సింగార బోయిన స్వామి, బాసం నరసింహారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, తుడం నర్సింగరావు, వాలీబాల్ నిర్వాహకులు తోట వెంకటరెడ్డి, స్వామి, బైరయ్య , దేవరాజ్ ,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సిఎం కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు

## రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి




భువనగిరి,జూన్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి):- స్వరాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలకు సమర్ధవంతమైన పాలనను అందిస్తూ,దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్ దేనని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. రాష్ట్రవతరణ దశాబ్దిఉత్సవాలలో బాగంగా శనివారం భోనగిరి యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సుపరిపాలనా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాల వికేంద్రీకరణతో పాలనను ప్రజల చెంతకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే నని,కొత్తగా జిల్లాలుగా రూపాంతరం చెందిన జిల్లాల్లో ఎక్కువగా ప్రయోజనం కలిగింది భోనగిరి యాదాద్రి జిల్లాకే నని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి లో అధికారుల పాత్ర ఆమోఘమని ఆయన ప్రశంశించారు.2014 కు పూర్వం విద్యుత్ శాఖా పై పిడుకిలెత్తిన చేతులే దశాబ్దిఉత్సవాలలో హారతులు పడుతున్నారన్నారు.అందుకు విద్యుత్ సబ్ స్టేషన్లపై దాడులు చేసి అధికారులను బందించిన ప్రజలే విద్యుత్ విజయోత్సవ వేడుకల్లో నుదుట కుంకుమ దిద్ది హారతులు పట్టిన ఉదంతమే ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతకు నిదర్శనమన్నారు.

ప్రజలు, అధికారులు కలిసి సాధించిన ఫలితాలను ఉత్సవాలుగా నెమరువేసుకోవడం, కలిసి సంబురాలు చేసుకోవడం ఎక్కడా ఉండదని, ఒక్క తెలంగాణలోనే సాధ్యమైందని ఆయన చెప్పారు. 21 రోజులు నిర్వహించుకుంటున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. నూతన జిల్లాల ఏర్పాటులో ఎక్కువ లాభపడింది యాదాద్రి భువనగిరి జిల్లా అని అన్నారు. నూతనంగా నిర్మించిన జిల్లా కలెక్టరేటు సముదాయాన్ని చూసి ఇతర రాష్ట్రాల సందర్శకులు కలెక్టరేటా లేక సచివాలయమా అని ఆశ్చర్యపోతున్నారని అన్నారు.

ప్రభుత్వం చేపట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా సుమారు 50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని, అదేవిధంగా చెరువులలో బ్రహ్మండంగా నీళ్లు ఉన్నాయని, నిత్యం ఏ చెరువు వద్ద ఆగినా, ఏ చిన్న చెరువు చూసినా 5 కిలోలకు పైగా చేపలు దొరుకుతున్నాయని అన్నారు. చేపల ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా అయ్యిందని అన్నారు. పరిశ్రమల దినోత్సవం నాడు మంత్రి కెటిఆర్ జిల్లాకు వచ్చారని, 51 పరిశ్రమలను ప్రారంభించారని, పరిశ్రమలకు వెంటనే అనుమతులిస్తున్నారని అన్నారు. అదేవిధంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కెసిఆర్ కిట్స్, గర్భిణీ స్త్రీలకు ఆర్థిక సహాయం తదితర సంక్షేమ పథకాలను అందించిన కెసిఆర్ ను తలచుకొంటున్నారని అన్నారు. 46 లక్షల మందికి వివిధ రకాల పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అని, ప్రభుత్వం ప్రతి సంవత్సరం 65 వేల నుండి 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నదని, కెసిఆర్ లక్షల కుటుంబాలలో ధైర్యం నింపారని, దివ్యాంగులకు మరో వెయ్యి రూపాయల పెన్షన్ పెంచి వారికి మనో ధైర్యం కల్పించారని అన్నారు. ఏ రంగం చూసినా మన రాష్ట్రమే ముందుందని, అవార్డులు ఇస్తే దేశంలో ప్రతి సంవత్సరం మన రాష్ట్రమే 80 శాతం దక్కించుకొంటుందని, దేశంలోని 2 లక్షల గ్రామ పంచాయితీలలో 20 గ్రామ పంచాయితీలకు అవార్డులు వస్తే అందులో 18 మనకే వస్తున్నాయని, ఈ సంవత్సరం పది అవార్డులలో 8 మన రాష్ట్రానికే వచ్చాయని, ఉత్తమ మున్సిపాలిటీలలో వరుసగా 40 స్థానాలలో మనమే ముందున్నామని అన్నారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో గత తొమ్మిదేళ్లుగా ఎన్నో విజయాలు సాధించామని అన్నారు. జిల్లా కలెక్టరు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చక్కగా వివరించారని అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వం అంటే ఎక్కడ ఉంటదో అనుకునే వారని, కానీ ఇప్పుడు మీట నొక్కితే, ఒక మెసేజ్ పెడితే జిల్లా కలెక్టరుతో సహా జిల్లా అధికారులు వెంటనే స్పందిస్తున్నారని, ప్రజాప్రతినిధులు అధికారుల భాగస్వామ్యంతో అద్భుతంగా పనిచేస్తున్నారని అన్నారు. భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్రం సాధించుకున్నాక ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు వుండాలనేది ముఖ్యమంత్రి ఆలోచన అని, కలలో కూడా ఎవరూ ఊహించలేదని, భువనగిరి జిల్లా అవుతుందని, కలెక్టరు, డిసిపి వస్తారని అనుకోలేదని,ఒకప్పుడు కలెక్టరు, ఎస్పి లను కలువాలంటే కష్టసాధ్యమయ్యేదని, ఈ రోజు వారిని కలువడం ప్రజలకు సులువు అయ్యిందని,ముఖ్యమంత్రి ఎన్నో సాహసోపేత నిర్ణయాలను తీసుకొని ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని,కొత్తగా ఏర్పడిన చిన్న గ్రామ పంచాయితీలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిశోర్ మాట్లాడుతూ, తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని, చిన్న రాష్ట్రాలు, జిల్లాల ఏర్పాటు వలన అభివృద్ధి జరుగుతుందన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలను కెసిఆర్ నెరవేర్చారని అన్నారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు పమేలా సత్పథి మాట్లాడుతూ గతంలో 334 గ్రామ పంచాయితీలు వుంటే కొత్తగా 87 గ్రామ పంచాయితీలు ఏర్పాటు అయ్యాయని, అందులో 37 తండాలు గ్రామ పంచాయితీలుగా మారాయని, తద్వారా పరిపాలనలో పారదర్శకత పెరిగిందని అన్నారు. కలెక్టరేటు కార్యాలయం చూపించడం గర్వంగా వుంటుందని, అధికారులు వృతి ధర్మంతో పాటు ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని, అభివృద్ధిలో భాగస్వామ్యులవుతున్నారని అన్నారు. మన రాష్ట్రంలో వున్న సంక్షేమ కార్యక్రమాలు, సంస్కరణలు ఏ రాష్ట్రంలో లేవని, తహశీలుదారులు జాయింట్ రిజిస్ట్రార్లుగా వ్యవసాయ భూములను పారదర్శకంగా రిజిస్ట్రేషన్ నిర్వహిస్తున్నారని, మన జిల్లాలో భూ రికార్డుల రూమ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్నామన్నారు. జిల్లాలో చెరువుల పూడికతీత, పచ్చదనం పెంపు కార్యక్రమాలతో 6 మీటర్ల జలాలు పెరిగాయని, 421 గ్రామ పంచాయితీలలో 350 చెరువులలో నీరు నిండి వున్నాయన్నారు. మీసేవ ద్వారా సుపరిపాలన సేవలు అందించిన మీ సేవ నిర్వాహకులకు ఈ సందర్భంగా మంత్రి ప్రశంసా పత్రాలను అందచేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి,శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి,గాధరి కిశోర్ కుమార్, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి,టేస్కాబ్ వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూ నాయక్, మున్సిపల్ చైర్మన్లు ఆంజనేయులు, వెన్ రాజు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్,జిల్లా పరిషత్ సిఇఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,డిసిపి రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు డి.శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూ నాయక్, మున్సిపల్ చైర్మన్లు ఆంజనేయులు, వెన్ రాజు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ సిఇఓ కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వివిధ సంఘాల ప్రతినిధులు, నూతన గ్రామ పంచాయితీల సర్పంచ్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు

అశ్వాపురం జూన్ 10 (వాయిస్ టుడే): అశ్వాపురం మండలం కొమ్ముగూడెం గ్రామ నందు ఈరోజు మధ్యాహ్నం చాప పాపారావు గారి ఇల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది ఇట్టి విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అందుబాటులో లేకపోయినప్పటికీ బాధిత కుటుంబాలను పరామర్శించాలని పార్టీ కార్యకర్తలను ఆదేశించడంతో,మణుగూరు బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు నవీన్ బాబు గారు వారి టీం ని పంపించి సుమారు 2 నెలలకు సరిపడు బియ్యం నిత్యవసార సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉమామహేశ్వరరావు, సతీష్ ,సూర్యం, రఘు, రామరాజు, నరసింహారావు, శ్రీరామ్, రాము ,బ్రహ్మం వెంకటేష్, నరేష్, మరియు బిఆర్ఎస్ పార్టీ అశ్వాపురం యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వివాహా వేడుకకు పాల్గొన్న అశ్వాపురం మండల యాదవ్ సంఘ నాయకులు

అశ్వాపురం జూన్ 10 (వాయిస్ టుడే న్యూస్): ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ కూరకుల నాగభూషణం యాదవ్ మనుమరాలు పెండ్లి రిసెప్షన్ కార్యక్రమంలో అశ్వాపురం మండల యాదవ సంఘ నాయకులు పాల్గొని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పినపాక నియోజకవర్గ యాదవ్ సంఘ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్,మల్లేబోయేనా నాగేశ్వరరావు యాదవ్,తూము చిన్న రాఘవులు యాదవ్,లంకెల రమేష్ యాదవ్,గజ్జి లోహిత్ యాదవ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో కత్తిపోట్ల కలకలం



జగిత్యాల(జూన్ 10,23)వాయిస్ టుడే :ధర్మపురి పట్టణంలో ఇద్దరు యువకులు శనివారం సాయంత్రం కత్తిపోట్లకు గురయ్యారు.ప్రతి శనివారం జరిగే వారం సంత వసూళ్లకు వెళ్లిన ఇద్దరు స్థానిక యువకులపై ఆంధ్ర హెూటళ్లో పని చేసే యువకులు కత్తులతో దాడి చేసి గాయపరిచినట్లు సమాచారం. ఈ ఘటనలో ఇద్దరు యువకులకు మెడ పక్క టెముకల భాగంలో తీవ్ర గాయాలు కాగా ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. ఈ దాడిలో ఎంత మంది పాల్గొన్నారనే విషయం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ దాడికి పాత కక్షలు, ఆస్తి తగాదాలు, ప్రేమ వ్యవహారం అయి ఉండవచ్చని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. ఇదే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నట్లు సమాచారం. అయితే, కత్తిపోట్ల ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## మండల కేంద్రంలో ఘనంగా శశిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

మునగాల జాన్ 10(వాయిస్ టుడే): మునగాల మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ఉద్యమ సారథి విద్యావేత్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కనుమంత రెడ్డి శశిధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం నాయకులు అభిమానులు శశిధర్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రేపాల గ్రామ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ పందిరి పుల్లారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి యువసేన నాయకులు రావి రవి,గుండు సతీష్,పత్తిపాక లక్ష్మీనారాయణ, రామ్ రెడ్డి, యుగంధర్ గౌడ్,సుంకర శీను ఎల్లావుల సైదులు, వీరబాబు, జిల్లపల్లి వంశీ, సత్యనారాయ, భూషయ్ ,దొంతగాని లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధాశ్రంలో జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ

మునగాల జాన్ 10(వాయిస్ టుడే): మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల ఇందిర అనాథ వృద్ధు ఆశ్రమంలో శనివారం తెలంగాణ ఉద్యమ సారధి విద్య వేత్త శశిధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శశిధర్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రేపాల గ్రామ లక్ష్మీ నరసింహ దేవస్థానం మాజీ చైర్మన్ పందిరి పుల్లారెడ్డి, గుండు సతీష్,వృద్ధులకు అనాథలకు పండ్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో శశిధర్ యువసేన నాయకులు,రావి రవి, దొంతగాని లింగయ్య, రాచకొండ యుగంధర్ గౌడ్, జలపల్లి వంశీ,పత్తిపాక లక్ష్మీనారాయణ,సైదులు యాదవ్,వీరబాబు,సుంకర శీను,తదితరులు పాల్గొన్నారు.




## వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

### Dy.DM & H ఎండీ. నిరంజన్

హుజూర్నగర్ జూన్ 10 (వాయిస్ టుడే): తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 14న వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ నిరంజన్ కోరారు. ఏరియా హాస్పిటల్ హుజూర్నగర్ నందు ఏర్పాటైన సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు ,ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతోపాటు ఏడు నుంచి తొమ్మిది నెలలోపు గర్భిణీ స్త్రీలకు పోషక విలువలతో కూడిన కిట్లను ఏ. యన్.ఎం,ఆశాలకు యూనిఫాంలు పంపిణీ తో పాటు విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలను అందించనున్నట్లు తెలిపారు. PHCల వైద్యాధికారులు వైద్య రంగంలో సాధించిన ప్రగతిని కరపత్రాలు ద్వాం ా్షేత్రస్థాయిలో తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాహితీ,ఏరియా హాస్పిటల్ సూపరిన్డెంట్ కరన్ కుమార్, మండల వైద్యాధికారులు జగదీశ్వర్ వివిధ ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కాల్వలు తవ్వి కాంట్రాక్టర్ల జేబులు నింపి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనమైన చరిత్ర కాంగ్రెస్‌ది

### - మంత్రి కొప్పుల ఈశ్వర్

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంపై వెల్గటూర్ ప్రెస్ మీట్‌లో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కౌంటర్ ప్రెస్ మీట్

జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 10,23)వాయిస్ టుడే :ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం పై జగిత్యాల జిల్లా వెల్గటూర్ ప్రెస్ మీట్ లో శనివారం చేసిన వ్యాఖ్యల పై కౌంటర్ గా ధర్మపురి లో మంత్రి ఈశ్వర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పై వాస్తవాలు తేల్చుకుందామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ఈసందర్భంగా మంత్రి సవాల్ విసిరారు.ప్రెస్ మీట్ లో మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు. కాళేశ్వరం, ఇరిగేషన్,వ్యవసాయం పైన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ నీతి మాలిన రాజకీయాలు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, అప్పటి కాంగ్రెస్ పార్టీ హయాంలో తమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనలు చేస్తే అక్కడ నీటి లభ్యత ఉండదని స్వయంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి రాసిన లేఖ తో పాటు సెంట్రల్ వాటర్ కమీషన్ తేల్చిచెప్పినప్పటికిని ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కాల్వలు తవ్వి కాంట్రాక్టర్ల జేబులు నింపి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనమైన చరిత్ర కాంగ్రెస్ ది కాదా అని మండిపడ్డారు.నీచ చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అదే తమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించకుండా మరోచోట కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ స్వార్థ ప్రయోజనాల కోసం నిర్మించి తెలంగాణ ప్రజలను అప్పుల ఉబిలోకి నెట్టారని ఆరోపించడం పై వాస్తవాలు ప్రజాక్షేత్రం లో తేల్చుకుందాం రా అని మంత్రి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి సవాలు విసిరారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కి 192 టీఎంసీ ల నీటి లభ్యత పెరిగి రీ డిజైన్ ద్వారా తెలంగాణ రాష్ట్రం యావత్తు సస్యశ్యామలం అయి 250 కీల మీటర్ల పోడువున నీరు నిలిచి చెరువులు,కుంటలు నిండు కుండలా మారిన పరిస్థితి జీవన్ రెడ్డికి కనిపిస్తలేదా మండిపడ్డారు. ముత్యంపేట వద్ద ప్రస్తుతం అవసరం లేని షుగర్ ఫ్యాక్టరీ తెరవాలని డిమాండ్ చేస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెల్గటూర్ వద్ద మాత్రం ప్రజలకు ఉపయోగపడే ఇతనాల్ ప్రాజెక్టు మాత్రం అవసరం లేదని అడ్డుపడటం ఆయన ద్వంద నీతికి నిదర్శనం అని విరుచుకపడ్డారుగెలుపుకోసం అధికారం కోసంగడ్డి తినే నీచ సంస్కృతి కాంగ్రెస్ పార్టీదీ అనీ 40 ఏండ్ల ప్రజాక్షేత్రం లో ఉన్న జీవన్ రెడ్డి కనీస ప్రజా అవసరాలు గుర్తెరగకుండా మెసులుకోవడం పతనానికి పరాకాష్ట అని మంత్రి జోస్యం చెప్పారు.

# రైతాంగానికి కావలసిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



సూర్యాపేట: : జూన్10 (వాయిస్ టుడే ) రైతాంగానికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు ముందస్తుగా అందుబాటులో ఉంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు నకిలీ విత్తనాలు, పురుగుల మందుల బెడద లేకుండా చూడాలని కోరారు. మార్కెట్ లో విచ్చలవిడిగా నకిలీ విత్తనాలు, పురుగుల మందులు చలామణి అవుతున్నాయని వ్యవసాయ శాఖ అధికారులు విస్తృతంగా ఫెర్టిలైజర్స్ షాపుల లో తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతున్న నేటికీ రుణమాఫీ చెయ్యకపోవడం రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్మెస్ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధర కల్పించాలని కోరారు. ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తయినప్పటికీ నేటికీ అనేకమంది రైతాంగానికి బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తక్షణమే ఐకెపి కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యానికి బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో హడావుడి చేస్తున్నారు తప్ప ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గృహలక్ష్మి పథకం కింద ఇంటి స్థలం కలిగిన ప్రతి పేదవాడి ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో అవినీతి, అక్రమాలు జరిగాయని వీటిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా అన్ని గ్రామాలలో విస్తృతంగా దళిత బందును దళితులందరికీ ఇవ్వాలని కోరారు. బీసీ కులాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రభుత్వం ముందుకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని, కానీ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కులాలకు మాత్రమే లక్ష రూపాయలు ఇస్తున్నామని జీవో జారీ చేయడం తగదని, బీసీ లలో ఉన్న అన్ని కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి ,జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, కొప్పుల రజిత, బెల్లంకొండ సత్యనారాయణ, పల్లె వెంకటరెడ్డి, వట్టపు సైదులు, జిల్లపల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్ ,వీరబోయిన రవి ,పులుసు సత్యం, మిట్ట గడుపుల ముత్యాలు, చిన్నపంగా నరసయ్య, నాయకులు చందా చంద్రయ్య ,సిరికొండ శ్రీను ,నాగటి రాములు ,జి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్: ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని (వాయిస్ టుడే న్యూస్) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలోని బీసీ సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం స్థానిక తిలక్ నగర్ డౌన్ లోని విశ్వం కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ కులస్తుల సంక్షేమానికి, అభివృద్ధికి, పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్నారని అన్నారు. కులవృత్తులు నమ్ముకుని జీవిస్తున్న వారికి సీఎం కేసీఆర్ అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. గతంలో బీసీ రుణాలు పొందాలంటే పడిగాపులు పడాల్సిన స్థితిలో ఉన్నామని అన్నారు. కానీ ఇప్పుడు సీఎం కెసిఆర్ ఎలాంటి ష్యూరిటీ లేకుండా బిసి వర్గంలోని కుల వృత్తులు నమ్ముకుని జీవించే వారికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని అన్నారు. రజకులకు, నాయి బ్రాహ్మణులకు సబ్సిడీతో కూడిన ఉచిత కరెంటు, యాదవులకు 80శాతంతో గొర్రెల పంపిణీ ఇంకా ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒకే తాటిపైకి తీసుకురావడానికి పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. సంఘ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షులు మంథని రఘువీర్ ప్రసాద్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుంపుల ఓదెలు యాదవ్, ప్రధాన కార్యదర్శి కన్నోజు నారాయణ చారి, నాయకులు కనకయ్య, కంది చంద్రయ్య, బొల్గం రవి గౌడ్, అనుముల కళావతి, నీలావతి, రాజమౌళి, నర్సయ్య, రాజమల్లు, రవి, సమ్మయ్య, స్వరూప, విజయ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోక్ ఆధాలాత్ ల ద్వారా కేసుల సత్వర పరిష్కారం

## అదనపు జిల్లాజడ్జి శ్రీవాణి




కరీంనగర్ జూన్ 10(వాయిస్ టుడే): రాజీ చేయదగిన సివిల్ క్రిమినల్ కేసులలో వారి కేసులు లోక్ ఆధాలత్ లలో రాజీ ద్వారా పరిష్కరించుకుంటే సత్వర న్యాయం లభిస్తుందని మొదటి అదనపు జిల్లా జడ్జి శ్రీవాణి తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్జి పాల్గొని మాట్లాడారు. కోర్టులో దాఖలై ఉన్న కేసులలో ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగడం కన్నా రాజీ ద్వారా ఆయా కేసులు పరిష్కరించుకుంటే డబ్బు సమయం ఆదా అవుతుందని తెలిపారు. ప్రజల్లో లోకదాలతులపై అవగాహన పెరిగి ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించుకుంటున్నారనితెలిపారు. లోక్ ఆధాలాత్ ల లో కేసులు పరిష్కరించేందుకు వచ్చిన కక్షిదారులకు ఈ సందర్భంగా జడ్జి అభినందనలు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి, న్యాయమూర్తి అరుణ మాట్లాడుతూ పట్టింపులకు పోయి కోర్టులలో అనవసరంగా కేసులు వేసుకుంటున్నారని అలాంటి కేసులలో ఇరు పార్టీల వారులోక్ ఆధాలత్ లలో రాజీ ద్వారా వారి కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. న్యాయమూర్తులు కుమార్ వివేక్,లక్ష్మి కుమారి, భారతీయం ప్రధాన కార్యదర్శి లింగంపల్లి నాగరాజులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి సాధన, ఏసిపి మదన్లాల్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజిరెడ్డి, మెజిస్ట్రేటు్లు, కక్షిదారులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను ఆశ్రయిద్దాం.. సమస్యలను పరిష్కరించుకుందాం

## మెట్రోపాలిటన్ న్యాయ సేవాదికార సంస్థ చైర్మన్ ప్రేమవతి

జూబ్లీహిల్స్ జూన్ 10( వాయిస్ టుడే) : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూ ఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆదేశాల మేరకు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్– సెస్సెంన్స్ జడ్జి ప్రేమవతి సూచనల మేరకు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి అధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద కేసులు, గృహ హింస కేసులు, చెక్ బౌన్స్ కేసులు మరియు ప్రిలిటీగేషన్ కేసులు పరిష్కరించుకునేందుకు, పార్టీలు మరియు న్యాయవాదులు పెండింగ్ లో ఉన్న కేసులను ఈ లోక్ అదాలత్ లో సామరస్యంగా పరిష్కరించుకోవచ్చని న్యాయ సేవాదికార సంస్థ చైర్మన్ ప్రేమవతి తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో ప్రేమవతి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులని మరియు పెండింగ్ లో వున్న కేసులను పరిష్కరించుకోటనికి, ఈ లోక్ అదాలత్ సరైన వేదిక అని, ఒకసారి లోక్ అదాలత్ లో కేసు రాజీ అయిన తరువాత మళ్ళీ తరువాతి అప్పీల్ కు వెళ్ళే ఛాన్సు వుండదని, సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే బదులు ఒకేసారి లోక్ అదాలత్ లో కేసును రాజీ చేసుకుంటే సమయం వృధా అవ్వకుండా వుంటుందని, ఈ విషయాన్ని న్యాయ వాదులు పోలీసులు పార్టీలకి అర్థం అయ్యేలా వివరించాలని కోరారు. న్యాయ వాదులు ఈ లోక్ అదాలత్ లో ముఖ్య పాత్ర వహిస్తారని పార్టీలకి సన్నిహితంగా వుంటారు కాబట్టి వారు లోక్ అదాలత్ గురించి పార్టీలకి వివరించి లోక్ అదాలత్ లో కేసులు రాజీ అయ్యేలా చూడాలని కోరారు. రాజీ అవ్వటం ఎవరు ప్రతికూలంగా తీసుకోవద్దని, కేసులను రాజీ చేసుకోటం వల్ల మానసిక ఒత్తిడిని దూరం చేసుకుని, సరికొత్త ఆలోచనలతో తమ తమ జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని ఆమె కోరారు. అనంతరం మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, రాధిక జైస్వాల్ మట్లాడుతూ మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికారా సంస్థ చైర్మన్ – సెషన్స్ జడ్జి ప్రేమావతి 2వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి భూపతి 6వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి జాన్సన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ జోయెల్ డేవిస్, ఐపీఎస్ మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా ఈ లోక్ ఆదాలత్ను ప్రారంభించారు.

# గ్రూప్ 1 పరీక్ష సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



సూర్యాపేట,:జూన్ 10 (వాయిస్ టుడే)11న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమినరి పరీక్ష జిల్లాలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్షా నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అదనపు కలెక్టర్ బాటిల్ హేమంత కేశవ్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 11వ తేదిన ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించనున్న గ్రూప్ వన్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సూర్యాపేటలో 32 కేంద్రాల్లో 9170 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. పరీక్షకు ముందుగా మాక్ డ్రిల్ నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో 10.15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరాదని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వాచ్, సెల్ ఫోన్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపును నిర్వహించాలని, అభ్యర్థులు హల్ టికెట్ తో పాటు ఎదైన ఒరిజినల్ గుర్తింపు కార్డును పాన్ కార్డు మినహా వెంటతీసుకురావాలని సూచించారు. పరీక్షకు ముందు ఒయంఆర్, హల్ టికెట్ పై బబ్లింగ్ గురించి అభ్యర్థుకు తెలియజేయాలని తెలిపారు. టీఎస్పీఎస్సీ నియమ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు .ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని చల్లని మంచీనిటిని అందుబాటులో ఉంచాలని, ప్రశ్నాపత్రాలు ఎట్టి పరిస్థితిలో ఎ విధంగా కూడా పరీక్షా ముగిసే వరకు బయటకు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఈ నెలలో జరిగే పది, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు పటిష్ట బందోబస్తుతో చేపట్టాలని ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున కేంద్రాలలో త్రాగునీరు, నిరంతర విద్యుత్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రతిష్ట చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాజేంద్ర కుమార్, ఏ ఓ శ్రీదేవి, డీఎస్పీ నాగభూషణం, రవికుమార్ చీఫ్ సూపరింటెండెంట్లు, లైసన్ అధికారులు,సంబంధిత అధికారుల పాల్గోన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## హుజూర్నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లీ అర్చన రవి



హుజూర్నగర్ జూన్ 10 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హుజూర్నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్ పర్సన్ గెల్లీ అర్చన రవి పాల్గొని మాట్లాడారు , తెలంగాణ ఏర్పాటు కోసం కొట్లాడిన ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం సాధించు కొని అదే మమకారంతో, దేశంలోనే అన్ని రాష్ట్రాల్లో కు ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపారన్నారు.ప్రజల మధ్య ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.పాత పట్టణంగా ఉన్న హుజూర్ నగర్ ను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, మినీ ట్యాంక్ బండ్, మోడల్ లైబ్రరీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం, ముందుకు సాగుతుందన్నారు.దశాబ్ది ఉత్సవాల కానుకగా , వికలాంగులకు 4 ,016 పెన్షన్ , అందిస్తామని కేసీఆర్ ప్రకటించడం హర్షణీయమన్నారు.అనంతరం ముగ్గులను పరిశీలించి విదేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మేనేజర్ యాకుబ్ పాషా కౌన్సిలర్లు జక్కుల శంబయ, కొమ్ము శీను, టిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు దొంత రెడ్డి పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రఘు జన్మదిన వేడుకలు

కోదాడ ::జూన్ 10(వాయిస్ టుడే): ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్ గౌడ్ రఘుతో కేక్ కట్ చేయించి బొకే అందించి శాలువాతో సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజన్ గౌడ్ మాట్లాడుతూ రఘు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాక్షించారు. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఏ ఆపద వచ్చిన ఆదుకోవాలని రఘుకు సూచించారు. రఘు మాట్లాడుతూ యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యం గా పని చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఎలక్ట్రానిక్ కమిటీ సభ్యులు పూర్ణచంద్రరావు, కుడుములు సైదులు, చింతలపాటి సురేష్, మాతంగి సైదులు, నూక పంగు గోపాలకృష్ణ, నజీర్, సత్య రాజు, పవన్, శ్రీ హరి, లింగయ్య, బసవయ్య, సైదులు, వీరబాబు ,అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం అధికారం కాదని బాధ్యత అని గుర్తించి సేవలందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్) ప్రభుత్వ ఉద్యోగం అధికారం కాదని బాధ్యత అని గుర్తించి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ సుపరిపాలన దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ,అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్, డీసీపీ వైభవ్ గైక్వాడ్ లతో కలిసి పాల్గొన్నారు.

# వికలాంగులకు పెన్షన్ డబ్బును పెంచిన తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం




జూబ్లీహిల్స్ జూన్ 10( వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వికలాంగులకు మూడువేల 16 నుండి 4వేల 16 రూపాయలకు పెన్షన్ ని పెంచడం చాలా చక్కని పరిణామం అని దానికిగాను కృతజ్ఞతగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న వికలాంగులు మరియు బీఆర్ఎస్ నాయకులు జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో యూసఫ్ గూడా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ ప్రతిపక్షాలకు కనీసం దశాబ్ది ఉత్సవాలు అంటే ఏమిటో కూడా తెలియదు అని ఎద్దేవా చేశారు. చాలా ఏళ్లుగా ఈ దేశాన్ని పరిపాలించిన వివిధ పార్టీలకు ప్రజల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించారు అని కానీ కెసిఆర్ హయాంలో తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క వర్గ ప్రజలకు సంక్షేమ పథకాల వలన ఏదో ఒక విధంగా లబ్ధి చేకూరుతుంది అని,బిఆర్ఎస్ పార్టీ నాయకులమైన తాము కేవలం అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజల బాగు కోరుతాము అని వచ్చే ఎన్నికలలో తాము సంక్షేమ పథకాలని చూపెట్టి ఓట్లను అడుగుతాము అని తెలిపారు.తెలంగాణ ప్రజలు విజ్ఞులు అని కెసిఆర్ విశ్వసనీయత మళ్లీ ఒకసారి నిరూపించుకునే అవసరం ఏమీ లేదు అని కచ్చితంగా ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారు, ఈ విషయం వచ్చే ఎన్నికలలో ప్రతి ఒక్కరికి స్పష్టంగా తెలుస్తుంది అని తెలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
ఆదివారం 11 జూన్ 2023

# బాలకృష్ణ కొత్త సినిమా షురూ..!






హైదరాబాద్: వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు నటుడు నందమూరి బాలకృష్ణ. ప్రస్తుతం అనిల్ రావిపూడితో 'భగవంత్ కేసరి' చేస్తోన్న ఆయన తాజాగా తన 109వ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించారు. బాబీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఇది రూపుదిద్దుకోనుంది. శనివారం బాలయ్య పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సినిమా పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో జరిగాయి. త్రివిక్రమ్, వి.వి.వినాయక్, గోపీచంద్ మలినేని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం దర్శకుడు వి.వి. వినాయక్ తన చేతుల మీదుగా చిత్ర బృందానికి స్క్రిప్ట్ అందజేశారు. దక్షిణ కొరియా గౌరవ కౌన్సిల్ జనరల్ చుక్కపల్లి సురేష్ ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టగా.. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. ఇక ఈ సినిమాకు సంబంధించి విడుదల చేసిన కాన్సెప్ట్‌పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. ఇనుప పెట్టెలో కత్తులు, గొడ్డలి, సుత్తి, సిగరెట్ పెట్టె, మందు బాటిల్, తుపాకీ గుళ్లు ఉన్నాయి. పోస్టర్‌పై 1982 అని రాసి ఉంది. ఒక సరికొత్త కథతో, డిఫరెంట్ ఫ్లాష్‌బ్యాక్‌తో బాబీ ఈ సినిమాను తీర్చిదిద్దనున్నట్లు అర్థమవుతోంది. పూర్తి వివరాలు అధికారికంగా వెలువడాల్సి ఉంది.


## సెర్బియా క్లబ్‌లో సమంత డ్యాన్స్..

'ఊ అంటావా మావా ఊఊ అంటావా మావా'.. ఇంటర్నెట్‌ను షేక్ చేసిన ఈ పాట, సమంత డ్యాన్స్‌ను సినీ ప్రియులు ఎప్పటికీ మర్చిపోలేరు. సెలబ్రిటీల నుంచి సినీ ప్రేమికుల వరకూ ఈ పాటకు ఫిదా అయ్యారు. అంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ పాటకు తాజాగా సమంత డ్యాన్స్ చేశారు. 'సిటడెల్' (ఇండియన్ వెర్షన్) షూట్ కోసం సెర్బియా వెళ్లిన ఆమె.. ఓ క్లబ్‌లో సరదాగా స్టెప్పులు వేశారు. అక్కడే ఉన్న బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ ఆమెను డ్యాన్స్ చేయమంటూ ప్రోత్సహించారు. దీనికి సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. 'పాట వచ్చి రెండేళ్లు అవుతున్నా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.


'శాకుంతలం' తర్వాత సమంత నటిస్తున్న యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్‌టైనర్ వెబ్‌సిరీస్ 'సిటడెల్'. రాజ్ అండ్ డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. వరుణ్ ధావన్ - సామ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సిరీస్ ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఇండియాలో ఓ షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ టీమ్.. కొత్త షెడ్యూల్ కోసం ఇటీవల సెర్బియా వెళ్లింది. బెల్గ్రేడ్‌లో షూట్ పూర్తైన వెంటనే టీమ్ మొత్తం కలిసి ఓ క్లబ్‌కు వెళ్లి సరదాగా గడిపారు. ఈ సమయంలోనే క్లబ్‌లో 'ఊ అంటావా మావా' పాటను ప్లే చేయగా సామ్ డ్యాన్స్ చేశారు.



## మూడు దశాబ్దాల తర్వాత కలిసి నటిస్తోన్న స్నేహితులు



సూపర్‌స్టార్ రజనీకాంత్, బిగ్‌బి అమితాబ్ బచ్చన్ మంచి స్నేహితులనే విషయం అందరికీ తెలిసిందే. గతంలో వీరిద్దరి కాంబోలో వచ్చిన 'అందాకా నూన్', 'గిరాఫ్తార్' వంటి సినిమాలు విశేష ప్రేక్షకాదరణ అందుకున్నాయి. మల్టీస్టారర్ సినిమాలతో సినీప్రియులను అలరించిన వీరిద్దరూ 1991లో విడుదలైన 'హమ్' తర్వాత కలిసి నటించలేదు. ఈ క్రమంలోనే సుమారు 32 ఏళ్ల తర్వాత వీరిద్దరూ కలిసి ఓ సినిమా చేయనున్నారని ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తాజాగా ప్రకటించింది. రజనీకాంత్ తన 170వ ప్రాజెక్ట్‌ను లైకా బ్యానర్‌లో చేయనున్నారు. 'జై భీమ్' దర్శకుడు జ్ఞానవేల్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. త్వరలో పట్టాలెక్కనున్న ఈ సినిమాలో అమితాబ్‌బచ్చన్ కీలకపాత్ర పోషించనున్నారని చిత్ర నిర్మాతలు తాజాగా ప్రకటించారు. ఈ ప్రకటనతో సినీ ప్రియులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, రజనీ ప్రస్తుతం 'జైలర్', 'లాల్ సలామ్' పనుల్లో బిజీగా ఉన్నారు.



## అప్పుడు ఎలా నడవాలో పవన్‌కు చెప్పా.. ఇప్పుడు తన వెనుకే నడుస్తున్నా: నాగబాబు

పవన్‌కల్యాణ్.. ఈ పేరు వినపడితే చాలు యువతలో ఎక్కడలేని ఉత్సాహం ఉప్పొంగుతుంది. ఆయన కనపడితే చాలు 'పవర్‌స్టార్' నామ స్మరణతో ఆ ప్రాంతం దద్దరిల్లిపోతుంది. అలాంటి పవన్‌కల్యాణ్‌కు ఎలా నడవాలో చిన్నప్పుడు సూచనలు చేసేవాడినని, కానీ, ఇప్పుడు అతడి మార్గంలోనే తామంతా నడుస్తున్నామని ఆయన సోదరుడు నాగబాబు అన్నారు.

వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠి నిశ్చితార్థ వేడుక శుక్రవారం రాత్రి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడుకకు పవన్‌కల్యాణ్ కూడా హాజరయ్యారు. పవన్‌ను సాదరంగా ఆహ్వానించి, ఆయన వెనుక నాగబాబు నడిచి వస్తున్న ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఇదే ఫొటోను నాగబాబు పంచుకుంటూ.. "సరైన మార్గంలో ఎలా నడవాలి?ఎలా వ్యవహరించాలి? అని చిన్నప్పుడు పవన్‌కు నేను మార్గనిర్దేశం చేస్తూ ఉండేవాడిని. మేం ఇప్పుడు పెద్దవాళ్లమయ్యాం. పవన్ అనుసరించాల్సిన మార్గమేమిటో అతడికి స్పష్టమైన అవగాహన ఉంది. ఇప్పుడు నేను కూడా అతడి అడుగుజాడల్లోనే నడుస్తున్నా" అని అంటూ నాగబాబు పేర్కొన్నారు. ఒకవైపు సినిమాల్లో నటిస్తూనే రాజకీయాల్లోనూ బిజీగా గడుపుతున్నారు పవన్‌కల్యాణ్. రాబోయే ఎన్నికల కోసం జనసైనికులను సమాయత్తం చేస్తున్నారు. మరోవైపు పార్టీ నాయకుడిగా నాగబాబు కూడా రాజకీయాల్లో చురుగ్గానే ఉన్నారు. పార్టీ నిర్వహించే అనేక కార్యక్రమాల్లో ఆయన కూడా పాలు పంచుకుంటున్నారు. ఇక పవన్ సినిమాల విషయానికొస్తే.. సాయిధరమ్‌తేజ్‌తో కలిసి నటించిన 'బ్రో' విడుదలకు సిద్ధమవుతుండగా, 'ఓజీ', 'హరిహర వీరమల్లు' సెట్స్‌పై ఉన్నాయి.

## షారుఖ్ ఐకానిక్ పోజ్.. గిన్నిస్ రికార్డ్ వచ్చిందిలా



ముంబయి: బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ పేరు చెప్పగానే అందరికీ గుర్తుకువచ్చేది 'దిల్‌వాలే దుల్హానియా లేజాయెంగే'లోని ఐకానిక్ పోజ్. ఆ సినిమా విడుదలై దాదాపు 28 ఏళ్లైనా.. షారుఖ్ ప్రతి ఫంక్షన్‌లోనూ ఈ పోజ్‌ను రీక్రియేట్ చేయడానికి ఇష్టపడుతుంటారు. ఇప్పుడిదే పోజ్ గిన్నిస్ రికార్డు క్రియేట్ చేసింది. అదెలా అంటే.. షారుఖ్ నటించిన రీసెంట్ బ్లాక్‌బస్టర్ 'పఠాన్'. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకుడు. బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన ఈ సినిమా వచ్చే ఆదివారం ఓ ఛానల్‌లో ప్రసారం కానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం మధ్యాహ్నం షారుఖ్.. తన నివాసమైన 'మన్నత్' ఎదుట అభిమానులతో మీట్ అండ్ గ్రీట్ నిర్వహించారు. అభిమానులు చూపిస్తోన్న ప్రేమకు ధన్యవాదాలు చెప్పారు. అనంతరం ఆయన ఐకానిక్ పోజ్ రీక్రియేట్ చేశారు. అలాగే, 'పఠాన్' పాటకు కాలు కదిపారు. ఇదిలా ఉండగా, ఈ మీట్ అండ్ గ్రీట్‌లోనే 'పఠాన్'ను ప్రసారం చేయనున్న సదరు ఛానల్ సుమారు 300 షారుఖ్ అభిమానులతో ఆయన ఐకానిక్ పోజ్‌ను రీక్రియేట్ చేయించి.. గిన్నిస్ రికార్డు అందుకున్నారు. దీనికి సంబంధించిన పలు వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.



## మహేష్... అదుర్స్

కథానాయకుడు మహేష్ రోజురోజుకీ యంగ్‌గా మారిపోతున్నారంటూ అభిమానులు మురిసిపోతున్నారు. తాజాగా ఆయన ట్విటర్‌లో పెట్టిన ఫొటోలు ఆకట్టుకునేలా ఉన్నాయి. దీంతో నెటిజన్లు మహేష్ అదుర్స్ అంటూ స్పందించారు. ఈ ఫొటోలు సినిమా సెట్లోనివా..మరేదైనా ప్రకటనకు సంబంధించినవో ప్రకటించలేదు.



## మాయాపేటిక విడుదల ఖరారు


విరాజ్ అశ్విన్, పాయల్ రాజ్‌పుత్, సిమ్రత్ కౌర్, రజత్ రాఘవ్ ప్రధాన పాత్రల్లో నటించి చిత్రం 'మాయా పేటిక'. రమేష్ రాపర్తి దర్శకత్వంలో జస్ట్ ఆర్డినరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై మాగుంట శరత్ చంద్రా రెడ్డి, తారక్‌నాథ్ బొమ్మిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని జూన్ 30న విడుదల చేస్తున్నన్నారు. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ రివీల్ చేశారు!!



## సహస్ర రహస్యం సుడిగాలి

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న చిత్రం 'కాలింగ్ సహస్ర'. విక్కిరాలా దర్శకుడు. విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కటూరి నిర్మాతలు. ఈ చిత్రం నుంచి కలయా నిజమా అనే లిరికల్ వీడియోను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఇదొక సస్పెన్స్ థ్రిల్లర్. ఈ చిత్రంలో పూర్తి వైవిధ్యమైన సుధీర్ కనిపిస్తాడు. చిత్రంలో వుండే ట్విస్ట్‌లు, టర్న్‌లు ప్రేక్షకులకు థ్రిల్‌ను కలిగిస్తాయి. తప్పకుండా చిత్రం అన్ని వర్గాల ఆదరణ పొందుతుందనే నమ్మకం వుంది' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'చిత్ర గారు మా సినిమాలో పాట పాడటం ఆ పాటకు, మా చిత్రానికి మరింత గౌరవం వచ్చింది. మంచి టీమ్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించాం' అన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు శివబాలాజి, హీరోయిన్ డాలిశ్య తదితరులు పాల్గొన్నారు.

## కఠిన పరీక్షను ఎదుర్కొంటున్నా



ఆశ్చర్యకర ప్రకటన చేసి నెటిజన్‌లను షాక్‌కు గురిచేసింది బాలీవుడ్ నాయిక కాజోల్. 'జీవితంలో ఒక కఠిన పరీక్షను ఎదుర్కొంటున్నా'. అని పోస్ట్ చేసి సోషల్ మీడియా నుంచి విరామం తీసుకుంటున్నట్లు ప్రకటించింది. కాజోల్ జీవితంలో ఎదురైన ఆ సమస్య ఏంటి? ఆమె ఎందుకు సోషల్ మీడియా నుంచి బ్రేక్ తీసుకుంది? అనేది సినీ ప్రియులను ఆలోచనలో పడేస్తున్నది. కాజోల్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తరుచూ తన భర్త అజయ్ దేవగణ్, కూతురు నైసా గురించి పోస్టులు చేస్తుంటుంది.

తన పాత సినిమాల వార్షికోత్సవాల సందర్భంగా ఆ చిత్రాల విశేషాలు తెలియజేస్తుంటుంది. ఇలా తరుచూ నెటిజన్లకు అందుబాటులో ఉండే కాజోల్ సామాజిక మాధ్యమాల నుంచి విరామం తీసుకోవడం చర్చనీయాంశంమైంది. ఈ నేపథ్యంలో ఆమెకు అభిమానులు ధైర్యం చెబుతున్నారు. మీరు ఏ పరిస్థితినైనా ఎదుర్కోగలరు అంటూ కామెంట్స్ రాస్తున్నారు. ఇటీవల రేవతి దర్శకత్వం వహించిన 'సలామ్ వెంకీ' సినిమాలో కనిపించింది కాజోల్. ఆమె ప్రస్తుతం 'లస్ట్ స్టోరీస్ 2', 'గుడ్ వైఫ్' వంటి వెబ్ సిరీస్‌లు చేస్తున్నది.